# మాబడి

**పిల్లల పత్రిక**

**SCHOOL MAGAZINE**

**MONTHLY**

*OCTOBER'19*




ఎడ్యుకేషన్ సెక్రటరీ గారిచే 'మాబడి' మాసపత్రిక ఆవిష్కరణ






ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం




జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



TB అంతం పై అవగాహన కార్యక్రమం



గ్రామంలో 30 రోజుల ప్రత్యేక కార్యక్రమం



డెంగ్యూ నివారణ మందుల పంపిణీ



మండల స్థాయి ఆటల్లో గెలుపు

**జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం -ప్రచురణలు**

# ప్రముఖుల సందేశం



"వెరీగుడ్,ZPHS రాజేశ్వరపురం పాఠశాల ఉపాధ్యాయుల కృషి అభినందనీయం. పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రారంభించిన 'మాబడి' ONLINE మాసపత్రిక ఎంతగానో ఉపయోగపడుతుంది. మీరు దీనిని పిల్లలందరికీ అందుబాటులో వుండే విధంగా చూడండి."

– **శ్రీ Dr.B.జనార్ధన్ రెడ్డి IAS, తెలంగాణా విద్యాశాఖ కార్యదర్శి.**



"ఖమ్మం జిల్లా లోని ZPHS రాజేశ్వరపురం పాఠశాల వారు ప్రారంభించిన 'మాబడి' మాస పత్రిక చాలా బావుంది. ఇందులో పిల్లల భాగస్వాములను చేయడం బాగా నచ్చింది. దీని వలన పిల్లల పఠనాశక్తి పెరుగుతుంది. మీరు దీనిని పిల్లలందరూ చదివే విధంగా చూడండి."

– **శ్రీ విజయ కుమార్, Director of School Education, తెలంగాణ.**



ZPHS రాజేశ్వరపురం పాఠశాల నుండి "మాబడి" మాసపత్రిక విడుదల కావడం చాలా గొప్ప విషయం. దీనికోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ నా అభినందనలు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయుల కృషి దీని ద్వారా అర్థమౌతుంది. పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

– **శ్రీమతి శేషుకుమారి, SCERT డైరెక్టర్, తెలంగాణ.**

# మాబడి

పిల్లల పత్రిక

SCHOOL MAGAZINE

సంపుటి:1 మాసపత్రిక సంచిక: 3

పేజీలు :

వెల : ఉచితం

## సంపాదకులు







ఆకు(ఆదిత్య కుమార్), స్కూల్ అసిస్టెంట్

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా

## గౌరవ సంపాదకులు



సి.హెచ్.లత,ప్రధానోపాధ్యాయురాలు,

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా



వి.వేణుగోపాల్ రాజు, స్కూల్ అసిస్టెంట్

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా

*Best compliments from*

*సర్పంచ్.శ్రీ.దండా పుల్లయ్య గారు మరియు SMC చైర్మన్ వై.నాగేశ్వర రావు గారు*

*జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం -ప్రచురణలు*

# లోపలి పేజీల్లో

ఈ నెలలో.......


- ✓ మా బడి గురించి...
- ✓ వింత ప్రపంచం
- ✓ నేనెవరో తెలుసా!
- ✓ మీకు తెలుసా?
- ✓ నింపండి-గెలవండి
- ✓ నేను గీసిన బొమ్మ
- ✓ **हिंदी चुटकुले**
- ✓ ఈ నెలలో మా బడిలో.....
- ✓ ఎవరు కనుగొన్నారో తెలుసా!
- ✓ నేను చేసిన ప్రయోగం
- ✓ సులభంగా గణితం నేర్చుకుందాం
- ✓ అద్భుత యంత్రం
- ✓ గణిత శాస్త్రవేత్తలు – సేవలు
- ✓ తెలుసుకుందామా!
- ✓ స్పెషల్ స్టోరీ
- ✓ ఈ నెలలో పుట్టిన నేను పెద్దయ్యాక..
- ✓ ఇంగ్లీషు లో మాట్లాడదాం రండి.
- ✓ కవితలు రాద్దాం రండి
- ✓ పదాలు పలుకుదాం ఇలా...
- ✓ కథ చెప్పుతా .. ఊ కొడతావా...
- ✓ మెదడుకు మేత
- ✓ స్టూడెంట్ కార్నర్


చూశారా ఫ్రెండ్స్, ఎన్ని ఉన్నాయో కదా! ఇవన్నీ మీరందరూ తప్పక చదవండి. చదువుతారు కదూ!

ఇది మీ పత్రిక. మీ కోసమే రాయబడుతున్న పత్రిక.

నెల నెలా పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తారని ఆశిస్తూ....

ఇక చదవండి.....

# సంపాదకీయం

## హాయ్ ఫ్రెండ్స్!

బావున్నారా! సెప్టెంబర్ నెలలో మనందరం ఏంతో ఉత్సాహంగా గురుపూజోత్సవ వేడుకలను జరుపుకున్నాం. మనందరం మన గురువులను మనకు తోచిన విధంగా సత్కరించుకున్నాం. వారి ఆశీస్సులతో మనం మన ఆశయ సాధనకు కృషి చెయ్యాలి. అప్పుడే వారికి మనం చేసిన సత్కారానికి వన్నెతెచ్చిన వారమౌతాం. అలాగే పాఠశాల పరిశుభ్రతలో భాగంగా 'స్వచ్ఛ పక్వాడా' కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాం. పరిసరాలు పరిశుభ్రంగా వుంటే ఎంత ఆహ్లాదకరంగా వుంటుందో దీని ద్వారా మనం స్వయంగా చూసాం. ఈ కార్యక్రామాలన్నింటి నుండి మనం ఎంతో నేర్చుకున్నాం. అలాగే ఈ పత్రిక నుండి కూడా కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటారు. అందుకే ఈ చిన్ని పుస్తకాన్ని మీరు తప్పక చదవాలి.

ఆ ఎప్పుడూ వుండే పాత చింతకాయ పచ్చడే కదా! అంతకంటే ఏముంటాయి అని అనుకోకండి. చదివితే కదా మనకు తెలిసేది. మన బడులలోని పిల్లల్లో వుండే సృజనాత్మకతను వెలికి తీయడానికి మనందరం ప్రయత్నం చేద్దాం. ప్రపంచ జ్ఞానాన్ని కొంతైనా తెలియచేయటానికి ప్రయత్నం చేయాలి. ఇందులో భాగంగా నేను మా బడి పిల్లల్ని ఈ పత్రికలో భాగస్వాములను చేసాను. త్వరలో మిమ్మల్ని కూడా భాగస్వాములను చేయబోతున్నాను. అందుకే అందరూ తప్పక చదవండి. నచ్చిన వాటి గురించి, నచ్చని వాటి గురించి అందరితో చర్చించండి. అలా చేయడం వలన మీకు ఏంతో మంది ఫ్రెండ్స్ అవుతారు.

అన్నట్టూ, మరచిపోయాను. ఈ నెలలోనే మన జాతిపిత పుట్టినరోజు వుంది కదా! గుర్తొచ్చిందా.. అదే అక్టోబర్ 2న, 150వ 'గాంధీ జయంతి'ని జరుపుకుంటున్నాం. కులమత భేదాలు మరచి ప్రపంచమంతా ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పిస్తారు. ఈ సందర్భంగా మనం ప్రతిఒక్కరం ఒక సంకల్పం చెప్పుకొని, దాన్ని ఒక సంవత్సరం పాటు ఆచరించి చూపితే అదే వారికి మనం ఇచ్చే ఘన నివాళి.

అంతేకాదు అదే రోజున లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి కూడా. శాస్త్రి గారు మన దేశానికి రెండవ ప్రధానిగా పని చేసారు. వారి నినాదం "జై జవాన్ జై కిసాన్" ఇప్పటికీ ప్రజల హృదయాల్లో గుర్తుండిపోయింది. అటువంటి మహోన్నతమైన వ్యక్తులను స్మరించుకొని వారి ఆశయాల సాధనకై మనందరం కృషి చేయాలి.

పరిసరాల పరిశుభ్రతకు మహాత్ముడు ఏంతో విలువనిచ్చే వారు. మనం కూడా "స్వచ్ఛ భారత్"లో భాగస్వాములమై, పర్యావరణానికి హాని చేసే "ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్" ను పూర్తిగా మానివేయడానికి కృషి చేద్దాం.


సమిష్టి భాగస్వామ్యంతో ఎన్నో అద్భుతాలు సాధించవచ్చు. ఈ మహాత్ములు కన్న కలలను నిజం చేద్దాం.

ఫ్రెండ్స్ మీకు ఇవన్నీ చెప్పి చెప్పి బోరుకొట్టించానా! **మీకో శుభవార్త. త్వరలో మీ కోసం ఒక పేజీని కేటాయించబోతున్నాం. మీరు రచనలతో సిద్ధంగా వుండండి. ఈ పత్రికను చదివిన చాలామంది "ఇందులో కేవలం మీ బడిలోని వారి రచనలు మాత్రమే ఉంటున్నాయి కదా, మాకూ అవకాశం ఇస్తే బావుంటుంది" అని అభిప్రాయం వెలిబుచ్చారు. తప్పక వారికోరిక నెరవేరుతుంది. ఇది మీ పత్రిక. మీకోసమే రాయబడుతున్న పత్రిక.**

ఈ పుస్తకాన్ని మీ ముందుకు తీసుకు రావడంలో సహాయ పడిన శ్రేయోభిలాషులకు, రచయితలకు జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

మీకు ఎంతో కొంత ఉపయోగపడుతుందనే నమ్మకంతో..........

**మీ**







# మా బడి గురించి ...........





మిత్రులందరికీ నమస్కారములు,

సెప్టెంబర్ 'మాబడి' మ్యాగజైన్ ను మన విద్యాశాఖ కార్యదర్శి శ్రీ. బి. జానార్దన్ రెడ్డి గారు హైదరాబాదులో ఆవిష్కరించి, మనోధైర్యాన్నివ్వడం మాకు చాలా సంతోషంగా వుంది. అంతే కాదు మా బాధ్యతను కూడా పెంచిందని చెప్పవచ్చు. పత్రికపై రోజురోజుకీ స్పందన పెరగడం మాకు ఆనందదాయకం. ఎంతో మంది ఫోన్ల ద్వారా, మెసేజ్ ల ద్వారా వారి స్పందనలు తెలుపుతున్నారు. వారందరికీ మా స్టాఫ్ మరియు పిల్లల తరఫున కృతజ్ఞతలు. అలాగే మిమ్మల్ని కూడా త్వరలో భాగస్వాములను చేయబోతున్నాం. మీ అమూల్యమైన సలహాలు సూచనల కోసం ఎదురుచూస్తున్నాం. మీ అభిరుచులకు అనుగుణంగా మా పత్రికను తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాను.

ఇక పోతే మా బడి గురించి...

మాది ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. మా బడిలో ప్రతి నెలా రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తుంటాము.

మా బడిలో 6 నుండి 10 తరగతుల వరకు తెలుగు మీడియం మరియు 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం వున్నాయి. ప్రతి సంవత్సరం 10వ తరగతి లో 95% పైగా ఉత్తీర్ణత సాధిస్తున్నాం.

పుస్తక పఠనం వలన పిల్లలలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ సంచికను ప్రారంభించాము. మీ అందరి ఆశీస్సులతో ఈ మాస పత్రికను ఇంకా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నాను.

మీ స్పందన కోసం ఎదురుచూస్తూ........

మీ **లత**

ప్రధానోపాధ్యాయురాలు

"త్యాగం ఎంత విస్తారంగా వుంటే అభివృద్ధి అంత ఎక్కువగా వుంటుంది" - గాంధీ

# వింత ప్రపంచం



**సేకరణ:**
మనోజ, 9వ తరగతి,
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.ఖమ్మం జిల్లా.

## ఆహా ఇవి ఎంత అద్భుతంగా ఉన్నాయో కదా......

విశ్వంలో ఏంతో అందంగా సృష్టించబడ్డ వాటిలో కొన్నింటిని ఇక్కడ ఇస్తున్నా. జీవితంలో ఒక్కసారైనా వాటిని సందర్శించి ఆనందాన్ని పొందండి. వెళతారు కదూ...

**దొడ్డబెట్ట శిఖరం** దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన శిఖరం. ఇది తమిళనాడులోని నీలగిరి పర్వత శ్రేణుల్లో ఉంది. దొడ్డబెట్ట శిఖరం సుమారు 8640 అడుగులు ఎత్తును కలిగి ఉంది.ప్రసిద్ధ వేసవి విడిది ఊటికి 9 కిలో మీటర్ల దూరంలో ఉంది. తమిళనాడు పర్యాటకం వారు ఇక్కడ 18.06.1983లో టెలీస్కోప్ హౌస్ ఒకటి ఏర్పాటు చేశారు. ఇందులో సందర్శకుల కొరకు రెండు టెలీస్కోపులను ఉంచారు. టెలీస్కోప్ హౌస్ మీదికెక్కి చూస్తే, చుట్టూ కొండలు, లోయలు, ఊటి సౌందర్యం మరింత అద్భుతంగా కనిపిస్తుంది. నిత్యం పర్యాటకులతో కళకళలాడుతుందీ ప్రదేశం.








**ఉదయపూర్** అంటే **సిటీ ఆఫ్ సన్ రైజ్** (సూర్యోదయ నగరం) మరియు **సరస్సుల నగరం** (సిటీ ఆఫ్ లేక్) అని కూడా పిలుస్తారు. స్థానికులు దీనిని **శ్వేత నగరం** అని కూడా అంటారు ఉదయపూర్ జిల్లా పశ్చిమ భారతదేశం లోని రాజస్థాన్ రాష్ట్రంలో ఉంది.

పిచోలా సరసులో జగ్ మందిర్ మరొక ద్వీపము. ఉద్యానవవన సభామండపానికి గుర్తింపు పొందింది. ఇక్కడ హెచ్ ఆర్ హెచ్ గ్రూప్ నడుపుతున్న హోటెల్ ఉంది. ఇక్కడ షాజహాన్ తన తండ్రి మీద తిరుగుబాటు చేసిన కాలంలో కొంతకాలం నివసించాడు.

**కొడైకెనాల్** తమిళనాడులో, తూర్పు కనుమల్లో నెలకొని ఉన్న అందమైన వేసవి విడిది. భారతదేశంలో పేరు పొందిన వేసవి విడుదుల్లో ఒకటి.

**కొడై సరస్సు**: కోడైకెనాల్ పట్టణ కేంద్రానికి చేరువలో 1863 లో కట్టిన మానవనిర్మిత కొడై సరస్సు వుంది. 45 హెక్టార్లలో (60 ఎకరాల్లో) విస్తరించి ఉన్న ఈ సరస్సు ఒక వైపు అరచెయ్యి మాదిరిగా వెడల్పుగా ఉండి, మరోవైపు చేతి వేళ్ళ మాదిరిగా సన్నని పాయలుగా వుంటుంది. ఈ సరస్సులో బోటు షికారు కూడా ఉంది.



# నేనెవరో తెలుసా!



ఆకు(ఆదిత్య కుమార్), SA
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.

**డియర్ ఫ్రెండ్స్!**
**ఈ శీర్షికలో ప్రతి నెల ఒక మూలకం తన గురించిన ఆసక్తి కర విషయాలను మనతో పంచుకుంటుంది. వాటిలో కొన్ని మనకు తెలిసినవి ఉండవచ్చేమో! కానీ తెలియనివి ఇంకొన్ని ఉండవచ్చుగా! చదివితేనే కదా తెలిసేది. కాబట్టి మీరు చదివి మీ అభిప్రాయాలు చెప్పండి.**

హలో ఫ్రెండ్స్! నేను మీకు ఉపయోగపడే నెంబర్ 3 మూలకాన్ని. అదేనండీ! లిథియం ని. నా పరమాణు సంఖ్య 3. మూలకాల పట్టికలో 2వ పీరియడ్ కు, 1వ గ్రూపునకు చెందిన దాన్ని. 'S' బ్లాక్ కు చెందినా దాన్ని, నేను ప్రకృతిలో లభించే అతి తేలికైన లోహాన్ని. క్షార మూలకాన్ని. నన్ను 'Li' తో సూచిస్తారు. సాధారణంగా ఘన రూపంలో ఉంటాను. నా పేరు గ్రీకు పదమైన లిథోస్ (Lithos) నుండి వచ్చింది. లిథోస్ అనగా రాయి అని అర్థం. నేను మీకు చాలా రకాలుగా ఉపయోగపడుతుంటాను. అదెలా అంటారా! చదవండి. మీకే తెలుస్తుంది.

మొదటిగా 1790 లో Jozé Bonifácio de Andralda e Silva అనే బ్రెజిల్ దేశీయుడు నా (లిథియం) యొక్క ముడి ఖనిజం పేటలైట్ (petalite, $LiAlSi_4O_{10}$) ను స్విడిస్ యొక్క యుటో అనే దీవిలో గుర్తించాడు. మండించినప్పుడు నేను క్రిమ్సన్ రంగుతో మండటం గుర్తించాడు. 1817 లో స్టాక్ హోమ దేశియుడు అయిన జోహన్ ఆగష్టు అర్ఫ్వేడ్సన్ (Johann August Arfvedson) అంతవరకు గుర్తించని కొత్త మూలకంగా నన్ను గుర్తించి లిథియం అని పేరు నిర్ణయించాడు. నేను ఒక కొత్త క్షార లోహాన్ననీ, సోడియం కన్నతేలికగా ఉన్నానని గుర్తించాడు. అయితే సోడియాన్ని వేరు చేసినట్లు, విద్యుత్ విశ్లేషణ ద్వారా నన్ను (లిథియాన్ని) వేరు చెయ్యలేక పోయాడు.1821లో విలియం బ్రాండ్ చాలా స్వల్ప మోతాదులో నన్ను(లిథియంని) వేరు చెయ్యగలిగాడు. చివరకు 1855లో జర్మనీ రసాయన శాస్త్రవేత్త రాబర్ట్ బున్సెన్ మరియు బ్రిటిషు శాస్త్రవేత్త ఆగస్టస్ మేథిస్సెన్‌తో కలిసి పెద్ద పరిమాణంలో నన్ను(లిథియాన్ని) విద్యుత్తు విశ్లేషణ పద్ధతిలో ముడిఖనిజం నుండి వేరుచెయ్యగలిగారు.

విశ్వంలో బిగ్ బ్యాంగు (మహా విస్ఫోటనం) జరిగినప్పుడు ఏర్పడిన మొదటి మూడు మూలకాలలో నేను మూడో మూలకాన్ని. మిగతా రెండు హీలియం, హైడ్రోజన్ .కాని విశ్వంలో బెరీలియం మరియు బోరాన్ మరియు నా(లిథియం) ఉనికి తక్కువ. కారణం నేను (లిథియం) తక్కువ ఉష్ణోగ్రత వద్దనే నశించు లక్షణ కలిగి వుండుట. నేను (లిథియం) విశ్వంలో చల్లగా ఉండే బ్రౌన్ మరుగుజ్జ నక్షత్రాలలో, ఆరెంజి నక్షత్రాలలో ఉన్నాను.

ఘన స్థితిలో లభ్యమగు మూలకాలలో నేను(లిథియం)ఎక్కువ విశిష్టోష్ణం కలిగిన మూలకాన్ని. ఆయనీకరణ శక్తి: 5.392eV. నేను (లిథియం) మెత్తటి వెండిలా రంగు ఉన్న లోహాన్ని. అతి తక్కువ బరువున్న తెలికపాటి

లోహాన్ని. మిగతా క్షార లోహాలవలె నేను రసాయనికంగా అత్యంత చురుకైన చర్యాశీలత కలిగిన, మండే స్వభావము ఉన్న లోహాన్ని. అందువలన నన్ను ఏదైనా ఒక హైడ్రోకార్బను ద్రవంలో, సాధారణంగా పెట్రోలియం జెల్లిలో వుంచి భద్రపరచెదరు. నేను ఒంటరి వేలన్సీ ఎలాక్ట్రానును కలిగి ఉన్నాను. ఈ కారణంచే నేను ఉత్తమవిద్యుత్తు మరియు ఉష్ణవాహకాన్ని. నేను చాలా మెత్తటి లోహాన్ని, నన్ను కత్తితో ముక్కలుగా కత్తరించ వచ్చును .నేను వెండి లాంటి రంగులో ఉన్నప్పటికి ఆక్సీకరణ వలన గ్రే రంగులోకి పరావర్తనం చెందుతాను.లోహాలన్నింటికన్న తక్కువ బాష్పిభవన ఉష్ణోగ్రత (180 $^{O}$C) కలిగినను, మిగిలిన క్షారమూలకాల కన్న బాష్పిభవన ఉష్ణోగ్రత ఎక్కువ.

అమ్మోనియం ద్రవణంలో కరగడం వలన నీలిరంగు ద్రవం ఏర్పడుతుంది.తేమ కలిగిన నేను (లిథియం) చురుకుగా చర్యలో పాల్గొని లిథియం హైడ్రోక్సైడ్ ($LiOH$ and $LiOH,H_2O$), లిథియం నైట్రైడ్ ($Li_3N$) మరియు లిథియం కార్బోనేట్ ($Li_2CO_3$), లను ఏర్పరచగలను .ఇందులో లిథియం కార్బోనేట్ అనేది లిథియం హైడ్రోక్సైడ్ మరియు కార్బన్ డైఆక్సైడ్‌ల మలి చర్య ఫలితంగా ఏర్పడుతుంది. అత్యధిక ఉష్ణోగ్రత వద్ద హైడ్రోజన్‌తో చర్యచెంది లిథియంహైడ్రైడ్ ఏర్పరచగలను.

లిథియం పెరాక్సైడ్ ($Li_2O_2$) సమక్షంలో కార్బన్‌డై ఆక్సైడ్‌తో చర్య వలన లిథియం కార్బోనేట్ మరియు ఆక్సిజన్ ఏర్పడును.

$$2\ Li_2O_2 + 2\ CO_2 \rightarrow 2\ Li_2CO_3 + O_2.$$


అన్నట్టూ మరచిపోయాను. మీ శరీర భాగాలను ఎక్స్ రే, స్కానింగ్ ల ద్వారా ఎలా చూస్తారో,మమ్మల్ని వర్ణపటాల ద్వారా అలా చూస్తారు. నా ఫోటోలను చూడండి.



లిథియం వర్ణపటరేఖలు





ఎలక్ట్రాన్ షెల్



స్పటిక నిర్మాణం

**ఆవర్తన పట్టికలో నా స్థానం:**




## మీ నిత్య జీవితంలో నేను:

**నన్ను నిత్య జీవితంలో ఎక్కడెక్కడ ఎలా వాడతారో చూడండి.**

- నన్ను (లిథియాన్ని) ప్రత్యేకమైన ఎక్కువ ఉష్ణోగ్రతను భరించగల అద్దాలు,

పింగాణి వస్తువులను తయారు చేయుటకు వాడెదరు. మౌంట్ పాలోమార్‌లోని దుర్భిణి(టెలిస్కోప్)లోని దర్పణమును నాతోనే తయారుచేసారు.



- నా యొక్క హైడ్రోక్సైడ్ [లిథియం హైడ్రోక్సైడ్ (LiOH)] ను విమానంలో ఏర్పడు కార్బను డై ఆక్సైడ్ ($CO_2$ బొగ్గుపులుసు వాయువు ) ను తొలగించడానికి వాడతారు.
- నా యొక్క క్లోరైడ్(లిథియం క్లోరైడ్)కు నీటిని పీల్చుకొనే స్వభావం ఉన్న కారణం వలన, దీనిని శీతలీకరణ యంత్రాలలో, పరిశ్రమలలో గాలిని పొడి పరచుటకు వాడుతారు(లిథియం బ్రోమైడ్ రూపంలో వాడుతారు).
- లిథియం స్టియరేట్‌ను అధిక ఉష్ణోగ్రత వద్ద పనిచేయు యంత్రాల కందెనల తయారీలో ఉపయోగిస్తారు.
- లిథియం హైడ్రైడ్‌ను ఇంధనంగా వాడెదరు.
- నన్ను (లిథియాన్ని ) ముఖ్యంగా రిచార్జింగు అయ్యే సెల్ ఫోనులు, లాప్‌టాపులు, డిజిటల్ కెమెరాలలోఉపయోగించు బ్యాటరీలను తయారు చేయడానికి వాడతారు.









- అలాగే రీచార్జి చెయ్యబడని బ్యాటరీలలో కుడా నన్ను (లిథియాన్ని ) వాడతారు. ఉదాహరణకు హృదయంకు అమర్చే పేస్ మేకరు (Pacemaker), కదిలే బొమ్మలు, ఆటవస్తువులు మరియు గడియారం లలో వాడే బ్యాటరీల తయారీలో కుడా నన్ను (లిథియాన్ని ) వాడతారు.



నన్ను (లిథియాన్ని ) అద్దాలు, పింగాణి పరిశ్రమలలో 37.0%, బ్యాటరిలలో 20.0%, కందెనల తయారిలో 11.0%, అల్యూమినియం మిశ్రమలోహ తయారీలో7.0%, వైద్యరంగంలో2.0%, థెర్మోప్లాస్టికు రంగంలో 3.0%, శీతలీకరణ యంత్రాలలో 5.0%, ఇతర రంగాలలో 10% ఉపయోగిస్తున్నారు.

**వైద్యరంగంలో లిథియం వినియోగం:**

నా యొక్క కార్బోనేట్(లిథియం కార్బోనేట్)ను మానసికంగా కృంగినస్థితిలో ఉన్నమానసిక రోగులకు మందుగా ఉపయోగిస్తారు. బైపొలారు డిసార్డరు మరియు మానసిక రుగ్మతల నివారణలో వాడుతున్నారు. అలాగే తలనొప్పి, మూర్ఛ, మధుమేహం, కాలేయవ్యాధి, మూత్రపిండాలు, కీళ్ళనొప్పులు, చర్మవ్యాధులు వంటి వాటి నివారణ మందులలో కూడా వాడతారు.

"శరీర సౌందర్యం కన్నా, హృదయ సౌందర్యం గొప్పది"



నా (లిథియం) సమ్మేళనాలు: నన్ను (లిథియాన్ని) అల్యూమినియం మరియు మెగ్నీషియం లతో సమ్మేళనం కావించి మిశ్రమ లోహాలను తయారు చేస్తారు. ఈ మిశ్రమ ధాతువు తేలికగా మరియు బలిష్టంగా ఉంటుంది. మెగ్నీషియం-లిథియంల మిశ్రమ లోహాన్ని కవచాల (Armour) పలకలను చేయుటకు వాడతారు.

అలాగే అల్యూమినియం–లిథియం మిశ్రమ లోహాన్ని విమానాల తయారీలో, సైకిళ్ళ ఫ్రేమ్‌ల తయారీలో మరియు అత్యంత వేగంతో ప్రయానించు రైళ్ళ తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తారు.

ఐసోటోపు(ISOTOPE): స్వాభావికంగా నేను (లిథియం) రెండు ఐసోటోపు రూపాలలో లభిస్తాను. అవి $^{6}$Li మరియు $^{7}$Li . వీటిలో $^{7}$Li అనే రూపంలో ఎక్కువ మొత్తంలో దొరుకుతాను. ఇందులో $^{7}$Li అనేది విశ్వంలో మహావిస్పోటనం జరిగినప్పుడు ఏర్పడింది. $^{7}$Li కార్బన్ తారలలో జనిస్తుంది. కొత్తగా తారలు పుట్టునప్పుడు కొద్దిగా నా (లిథియం)ఉత్పత్తి జరుగు తుంది. కాని వెంటనే నశిస్తాను

మానసిక చికిత్సలో నేను (లిథియం) : నేను ఒక ఖనిజాన్ని అంటే మినరల్ ని. నా యొక్క ఔషధ గుణాల వలన నన్ను మానసిక చికిత్స లో చాలా కాలం నుంచీ ఉపయోగిస్తూ ఉన్నారు. ఇటీవలి పరిశోధనల వల్ల, ఆ క్షార సరస్సులలో ఉన్న నీటి లో ఖనిజాలు , ప్రత్యేకించి నేను ఉన్నానని కనుక్కున్నారు. జాన్ కేడ్ అనే ఆస్ట్రేలియన్ మొట్టమొదటి సారి శాస్త్రీయంగా నా యొక్క ఔషధ గుణాలను, మానసిక చికిత్సలో ఉపయోగించవచ్చని తన పరిశోధనా పత్రం(1949) లో వివరించాడు. గత 50 ఏళ్ళు గా నన్ను మానసిక చికిత్సలో ప్రపంచం అంతా ఉపయోగిస్తున్నారు. నన్ను ఒక మోతాదు లో తీసుకుంటే పిచ్చి పోవడమే కాకుండా, నివారణ కు కూడా ఒక మంచి ఔషధం గా పనిచేస్తాను. కాక పోతే ఈ నన్ను తీసుకుంటున్న వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వారు కిడ్నీ, థైరాయిడ్ పరీక్షలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి చేయించు కుంటూ ఉండాలి. అంతే కాక వారి రక్తం లో నేను (లిథియం) ఏ పాళ్ళ లో ఉన్నానో కూడా క్రమం గా పరీక్ష చేయించు కుంటూ ఉండాలి. దీనిని లిథియం లెవెల్స్ టెస్ట్ అంటారు.

ఇంకా అనేక పారిశ్రామిక వినియోగాలున్నాయి.

మీ **లిథియం**



"ఉత్సాహంతో శ్రమించడం, అలసటను ఆనందంగా అనుభవించడం, ఇవే విజయాన్ని కాంక్షించే వారి ప్రాథమిక లక్షణాలు"





"నీ బాధకు కారణం ఏదైనా కావచ్చు. కానీ ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు"



# నింపండి –గెలవండి 3

ఈ శీర్షిక కేవలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే. 6 నుండి 10 వ తరగతి చదివే వారు మాత్రమే అర్హులు. మీరు చేయవలసిందల్లా క్రింది పజిల్ ను మీ స్వదస్తూరితో నింపి, మీ పేరు, తరగతి, స్కూల్ పేరు, ఊరు రాసి మీ పాఠశాల ఉపాధ్యాయుని ద్వారా మాకు ప్రతినెలా 27 వ తేదీ వరకు అందేలా పంపాలి. సరైన జవాబు రాసిన వారికి 100 రూపాయల బహుమతి ఇవ్వబడును. ఒక్కరి కంటే ఎక్కువ మంది సరైన జవాబు రాస్తే లాటరీ ద్వారా విజేతను ఎంపిక చేస్తాం. మరెందుకు ఆలస్యం.. పుస్తకం, పెన్ను తీసుకొని నింపండి...గెలవండి....

**నింపండి**
**గెలవండి**



మాణిక్య రావు

**బహుమతి**
**100 రూపాయలు**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | | ■ | 3 | | | 4 | | ■ |
| | ■ | ■ | | ■ | 5 | | ■ | ■ | | ■ | 6 |
| | ■ | 7 | ■ | 8 | ■ | ■ | 9 | ■ | ■ | ■ | |
| 10 | | | ■ | | ■ | 11 | ■ | ■ | 12 | | |
| | ■ | ■ | ■ | ■ | 13 | | | ■ | | ■ | ■ |
| 14 | | 15 | ■ | 16 | ■ | | ■ | ■ | 17 | 18 | |
| ■ | ■ | | ■ | ■ | 19 | ■ | 20 | | ■ | | ■ |
| 21 | | | ■ | ■ | | ■ | ■ | ■ | 22 | | |
| | ■ | ■ | ■ | 23 | | | | ■ | ■ | | ■ |
| 24 | | 25 | | ■ | | ■ | ■ | 26 | ■ | | ■ |
| | ■ | | ■ | 27 | | ■ | 28 | ■ | 29 | ■ | 30 |
| ■ | ■ | | ■ | | ■ | 31 | | | | | |

## నిలువు

1. 'విద్యాధనము'ఏ సమాసం? (6) 2. పండు (2) 3. 'तीन' తెలుగులో(2)

4. యుద్ధ సమయంలో కత్తితోపాటు వాడే ఆయుధం.( 2)

6. 'తుపాకి' ఆంగ్లంలో (3) 7. శూన్యంలో $3X10^8$ మీ/సె వేగంతో వెళ్ళేది (2)

8. 'आरम्भ' का विलोम शब्द (2)

11. 'स्वर्ग' का विलोम शब्द (3) 12. 'వరుస' ఆంగ్లంలో (3)

15. లైంగిక చర్యలో పాల్గొన్నా కూడా గర్భధారణ కాకపోవడం (3)

18. 'OUTPUT' వ్యతిరేక పదం ఆంగ్లంలో(5)

19. 'చెన్నై' రాజధాని గా గల రాష్ట్రం (5)

21. న్యూటన్ ప్రకారం, చర్య = - _______ (4)

25. pH విలువ 7 కంటే ఎక్కువ గల మానవ శరీర ద్రవం (3)

27. దర్పణ ప్రదానాక్షానికి సమాంతరంగా వెళ్ళే కిరణం__ గుండా పోతుంది(2)

28. 'వస్తు స్థాన భ్రంశం లో మార్పు రేటు' క్రింది నుండి పైకి (2)

29.'చేప' పర్యాయ పదం (2)

30. ఆదివాసులు అడివిని నరికి చేసే వ్యవసాయం (2)

## అడ్డం


1. పరమాణు 'గ్రహ మండల నమూనా' చెప్పిన వారు (5) 3. చిక్కుడు గింజ ఆకారంలో వుండే విసర్జక అవయవాలు (5) 5. 'రాజు' కి వికృతి(2)

9. 'अधर्म' में उपसर्ग (1) 10. సునిర్వచిత వస్తు సముదాయం (3) 12. 'పరుగెత్తు' ఆంగ్లంలో (3) 13. हमारा देश का नाम (3)

14. 'అసంభవం' వ్యతిరేక పదం (3) 16. "विवाद" में उपसर्ग (1) 17. Opposite of LOSE (3) 20. నీలి లిట్మస్ ను ఎర్రగా మార్చేది (2)

21. 'GOVERNMENT' తెలుగులో(3) 22. 'కోతి' ఆంగ్లంలో (3) 23. ప్రళయ + అగ్ని (4) 24. నాలుగు భుజాలు సమానంగా గల సంవృత పటం (4).

26. "विदेश" में उपसर्ग (1) 27. 'నేడు' వ్యతిరేకం (2) 31. చికాగో మాట సమ్మేళనంలో ప్రసంగించిన ప్రముఖ భారతీయుడు (6)




### నేటి పరిస్థితికి అద్దం పట్టే కార్టూన్ ........

Courtesy@TOI

చెట్లు కార్బన్ డయాక్సైడ్ పీల్చుకుని మనకు ఆక్సిజన్‌ను అందిస్తాయి. కానీ పొల్యూషన్ దెబ్బకు చెట్లు కూడా ఆక్సిజన్ కావాలనే పరిస్థితి దాపురించింది !



# నేను గీసిన బొమ్మ



ఈ శీర్షిక కేవలం మా పాఠశాల విద్యార్థులకు మాత్రమే. మా పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్నవారు వారి మనసుకు నచ్చిన బొమ్మను వేసి, రంగులు దిద్ది వారి తరగతి ఉపాధ్యాయుని ద్వారా పంపితే, బాగున్నవి ప్రచురించడం జరుగుతుంది. బాగా వేసిన వారికి బహుమతులు కూడా అందజేయడం జరుగుతుంది.















మన జాతీయ భాష అయిన హిందీ ని మనం తప్పనిసరిగా నేర్చుకోవాలి. అప్పుడే మనం ఈ దేశంలో ఏ మూలకు వెళ్ళినా బ్రతకగలం. కనీసం రోజుకు రెండు మూడు పదాలైనా నేర్చుకోవాలి. అందులో భాగంగా జోక్స్ తో ప్రారంభిద్దామని అనుకున్నాను. వీటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చెయ్యండి.

## हिन्दी चुटकुले



वाणी कुमारी, यस.ए.
जि.प.उ.पा.राजेश्वरापुरम

1. मास्टर जी : अगर पृथ्वी के अंदर LAVA है तो बाहर क्या है ?
   संजू : मास्टर जी बाहर OPPO और VIVO है
2. पप्पू जंगल में जा रहा था तभी एक सांप ने पैर पर काट लिया।
   पप्पू को गुस्सा आया और टांग आगे करके बोला, “ले काट ले जितना काटना है काट ले।”
   सांप ने फिर तीन-चार बार काटा और थक कर बोला, “अरे तू इंसान है भूत?”
   पप्पू, “मैं तो इंसान ही हूं लेकिन मेरा यहां पैर नकली है।”




టి.దుర్గాదేవి,PET
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం


# ఈ నెలలో మా బడిలో ........



ఈ శీర్షికలో ఈ నెలలో మా బడిలో జరిగిన వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుంది. ఇవి ఇతరులకు ప్రేరణనిస్తాయని మా ఉద్దేశ్యం. అలాగే మా పిల్లల్లో కూడా అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలనే ఆసక్తిని పెంచవచ్చని మా అభిప్రాయం

సెప్టెంబర్ నెలలో చాలా కార్యక్రమాలు జరిగాయి



సెప్టెంబర్ 5న మా బడిలో "గురుపూజోత్సవం"ఘనంగా నిర్వహించుకున్నాం. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

శ్రీ దండా పుల్లయ్య గారి జ్ఞాపకార్థం దండా శ్రీనివాస రావు గారు, శ్రీ తన్నీరు రాజేష్ గారి జ్ఞాపకార్థం తన్నీరు క్రిష్ణయ్య గారు మరియు యడవల్లి హనుమంతు గారు క్రీడా దుస్తులు, క్రీడా సామగ్రి అందించారు





30 రోజుల గ్రామ పంచాయితీ కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ గారు ప్రసంగించారు. MP శ్రీ నామా నాగేశ్వరరావు, MLA శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి, MLC శ్రీ లక్ష్మీనారాయణ, Collector శ్రీ RV కర్ణన్, సర్పంచ్ శ్రీ పుల్లయ్య గార్లు మొక్కలు నాటి, "మాబడి" పత్రికను ఆవిష్కరించారు.



"స్వచ్ఛ భారత్"పై మండల స్థాయి వ్యాస రచన పోటీలలో N.Yamuna, 9th కు రెండవ బహుమతి లభించింది.







మా తెలుగు మాష్టారు శ్రీ జి.మాణిక్యరావు గారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైన సందర్భంగా మేయర్ శ్రీ పాపాలాల్ గారు, DEO శ్రీ మదన్ మోహన్ గారు ఘనంగా సన్మానించారు.



ప్రభుత్వం వారు ఉచితంగా అందించిన రెండు జతల దుస్తులను ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. Ch. లత గారి చేతుల మీదుగా పిల్లలందరికీ పంపిణీ చేయడం జరిగింది.

ఆయుష్ విభాగం డాక్టర్ ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ మందులను పిల్లలందరికీ వేయడం జరిగింది.



మండల స్థాయి క్రీడల్లో, బాలికల జూనియర్ కబడ్డీ, బాలికల జూనియర్ ఖో ఖో లలో ద్వితీయ బహుమతి సాధించారు. అదే విధంగా బీచ్ వాలీబాల్ లో గణేష్,10వ తరగతి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎన్నికైనాడు.







సర్పంచ్ గారి సమక్షంలో బతుకమ్మను ఘనంగా జరుపుకున్నాం



డాక్టర్ లచే TB పై విద్యార్థులకు అవగాహన కల్పించి, TB అంతమే మా పంతం అన్నట్లుగా విద్యార్థులు "END TB" ని ప్రదర్శించారు.







మా తెలుగు మాష్టారు శ్రీ జి.మాణిక్యరావు గారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైన సందర్భంగా పాఠశాలలో సర్పంచ్ శ్రీ దండా పుల్లయ్య గారి సమక్షంలో టీచర్లు మరియు విద్యార్థులు ఘనంగా సన్మానించాం.








30 రోజుల గ్రామ పంచాయతీ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గ్రామస్థులు, టీచర్లు & స్టూడెంట్స్ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేసి, పరిసరాలను శుభ్రం చేసుకోవడం, మొక్కలు నాటడం జరిగింది. ఇందులో పాఠశాల విద్యార్థులందరూ పాల్గొన్నారు.




"మాబడి" సెప్టెంబర్ పత్రికను హైదరాబాద్ లోని పబ్లిక్ గార్డెన్స్ లో మన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ బి.జనార్దన్ రెడ్డి గారు ఆవిష్కరించారు.





# ఎవరు కనుగొన్నారో తెలుసా?



స్పందన, 10వ తరగతి,
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.ఖమ్మం

## తప్పులు చెరిపేసే ఎరేజర్ పుట్టిందిలా......




హాలో ఫ్రెండ్స్ ...

మీరు రోజూ బడికి మోసుకెళ్ళే బ్యాగులో ఏమేం ఉంటాయి? అనగానే ఠక్కున బుక్స్, పెన్ను, పెన్సిల్, ఎరేజర్ అని చెప్పేస్తారు కదా....

అందులో ఎంతో ముఖ్యమైంది నేనే(ఎరేజర్). ఎందుకంటే మీరు రాస్తున్నప్పుడు ఎన్నో తప్పులు జరుగుతుంటాయి. వాటిని చెరిపేసే ఆయుధమే నేను(రబ్బర్). మరి అంత గొప్ప హెల్ప్ చేసే నన్ను (ఎరేజర్‌ని) ఎవరు తయారు చేశారో.. ఎప్పుడు తయారు చేశారో తెలుసుకుందామా...

ముందుగా నాకు(రాసిన అక్షరాలను చెరిపేసే రబ్బరు ముక్క(ఎరేజర్)కు), నా ఫ్రెండ్( పెన్సిల్) కి మధ్య జరిగిన సంభాషణ ఎలా వుందో చూడండి.

**పెన్సిల్:** వచ్చావా! నేననుకుంటూనే ఉన్నా నేను తప్పు చేసిన ప్రతిసారీ నువ్వు ప్రత్యక్షమౌతావని. సారీ తప్పైపోయింది.

**నేను(ఎరేజర్):** ప్రతిసారీ ఎందుకలా అంటావ్, మనిద్దరం ఫ్రెండ్స్ కదా. ఒకరులేకుండా మరొకరం ఉండలేం కదా!

**పెన్సిల్:** నా వల్ల నీకెప్పుడూ కష్టాలే, నువ్వు నష్టపోతున్నావ్, నేను తప్పు చేసిన ప్రతిసారీ నువ్వు దాన్ని చెరిపేస్తున్నావ్. నా తప్పులను చెరిపి చెరిపి నీ రంగు మారిపోతుంది. రోజురోజుకూ క్రుంగి, కృశించి చివరకు నశించిపోతున్నావు. నాకు చాలా బాధగా వుంది.

**నేను:** అస్తమానం ఎందుకలా అంటావ్. ఫ్రెండ్స్ మధ్య ఈ సారీలేంటి. నువ్వు సారీ చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది నా బాధ్యత. నా బాధ్యత ను నేను నెరవేరుస్తున్నాను. నేనున్నది నువ్వు తప్పు చేస్తే సరిచేసేందుకే కదా. నా పని నేను చేస్తున్నందుకు ఎంత సంతోషంగా వుందో తెలుసా! ఏదో ఒకరోజు నేను నశించక తప్పదు. అపుడు నా స్థానంలో మరొకటి వస్తుంది. నాకు, నీ తప్పుల్ని సరిచేసే అవకాశం రావడం నా అదృష్టం. నా గురించి ఆలోచిస్తూ నువ్వు రాయడం మానకు. నీ బాధ్యత నీది, నా బాధ్యత నాది. ఎవరి బాధ్యతల్ని వారు నెరవేలిస్తే, ఎవరికీ ఎటువంటి కష్టాలు రావు కదా....

మా ఇద్దరి సంభాషణ ఎలా వుంది ఫ్రెండ్స్. మరి మీ జీవితాల్లో మీకు ఉపయోగపడే ఎరేజర్స్ ఎవరో తెలుసా? ముమ్మాటికీ మీకు అండగా వుండే మీ ఉపాధ్యాయులే. పెన్సిల్ లాంటి మీరు చేసే తప్పుల్ని చెరిపేసే ఎరేజర్లు మీ ఉపాధ్యాయులే. అందుకే వారి తోడును వదులుకోకండి. మీరు చేసిన తప్పులను సరిదిద్ది, మిమ్మలను ఉత్తములుగా చేయడమే వారి భాద్యత. తెలిసీ తెలియక చేసిన తప్పులను పదేపదే గుర్తుచేసుకొని బాధపడుతూ కూర్చోకుండా సరిదిద్దుకొనేందుకు అవసరమైన ఎరేజర్(మీ ఉపాధ్యాయుడు)ను చక్కగా ఉపయోగించుకోండి. సరేనా....

అది సరే! ఇంతకీ నన్ను ఎవరు, ఎపుడు, ఎలా కనిపెట్టారో తెలుసా!

పురాతన కాలంలో పెన్సిల్, లెడ్ రాతల్ని చేరిపేందుకు క్రస్ట్‌లెస్ బ్రెడ్‌ను ఉపయోగించేవారు. ఆ తరువాత రబ్బరు చెట్ల నుంచి వచ్చే జిగురుతో నన్ను(ఎరేజర్‌ను) సహజ సిద్ధంగా తయారు చేశారు.

1735లో చార్లెస్ డీలా అనే ఫ్రెంచ్ శాస్త్రవేత్త 'గమ్ ఎలాస్టిక్' పదార్థం గురించి తెలుసుకొని దాని నమూనాలను యూరప్ పంపించాడు. ఇది ఉష్ణమండలంలోని రబ్బరు చెట్ల బెరడు కింద ఉత్పత్తి అవుతుంది. దీన్ని 'లేటెక్స్' అంటారు. ఇప్పటికీ సహజంగా నన్ను(ఎరేజర్‌ను) తయారు చేయాలంటే లేటెక్స్ నే వాడుతున్నారు.




1770లో ఇంగ్లీష్ ఇంజనీర్ ఎడ్వర్డ్ నాయర్న్ విస్తృతంగా మార్కెట్ చేయబడిన మొట్టమొదటి రబ్బరు నన్ను(ఎరేజర్ను) అభివృద్ధి చేసినట్లు సమాచారం. 1770, ఏప్రిల్ 15వ తేదిన జోసఫ్ ప్రీస్ట్లే అనే తత్వవేత్త తొలిసారిగా నన్ను ఉపయోగించాడు. ఇదే సంవత్సరం ఎడ్వర్డ్ నేర్నె అనే ఇంజనీర్ రబ్బర్ ధర్మాలను కనుగొనడంతో పాటు, దాన్ని యూరప్ దేశస్థులకు పరిచయం చేశాడు. దానికి రబ్బర్ అనే పేరును పెట్టింది ఈయనే. ఏప్రిల్ 15ను వరల్డ్ 'రబ్బర్ ఎరేజ్ డే'గా అమెరికాలో సెలబ్రేషన్స్ కూడా చేసుకుంటున్నారు.

1839లో చార్లెస్ గుడ్ ఇయర్ 'వల్కనైజేషన్' ప్రక్రియను కనుగొనడంతో మరింత మెరుగ్గానన్ను(ఎరేజర్ను) తయారు చేయగలిగారు. రబ్బర్ వేడి వాతావరణంలో మెత్తగా, చల్లని వాతావరణంలో కొంచెం గట్టిగా ఉంటుంది.

ఆ తరువాత 1858లో ఫిలడెల్ఫియాకు చెందిన హైమన్ లిప్మన్ పెన్సిల్ వెనకాలే ఉండే నన్ను(ఎరేజర్ను) తయారుచేయడమేకాక దానిపై పేటెంట్ హక్కులు పొందాడు.


ప్రస్తుతం సింథటిక్, వినైల్, ప్లాస్టిక్, టర్పంటైన్, జిగురు మొదలైన పదార్థాలను ఉపయోగించి నన్ను(ఎరేజర్ను) కృత్రిమంగా తయారుచేస్తున్నారు. అంతేకాదు ముచ్చట గొలిపే ఆకారాల్లో, సైజుల్లో వస్తూ మీ మనసుదోచుకుంటున్నాం.

కొత్తగా వచ్చిన రకాలను చూడండి.

Cap Eraser:



Art gum eraser:





Vinyl erasers:




Kneaded erasers:



Poster putty:




Fibre glass erasers:




Electric erasers:



ఇక సెలవ్ .......

మీ **ఎరేజర్**




"సక్సెస్" అంటే మీ సంతకం "ఆటోగ్రాఫ్" గా మారడమే – అబ్దుల్ కలాం



# నేను చేసిన ప్రయోగం



ఈ శీర్షికలో మా బడి విద్యార్థి ఆ నెలలో తాను చేసిన ప్రయోగాన్ని వివరించడం జరుగుతుంది. ఇది ప్రతి విద్యార్థికి ప్రేరణగా ఉంటుందని మా అభిప్రాయం. చాలా మంది విద్యార్థులు ప్రయోగాలను చేస్తున్నప్పటికీ, బడికి క్రమం తప్పకుండా రావడంలో గానీ, క్రమశిక్షణలో గానీ, చదవడంలో గానీ ముందున్న వారికి ముందుగా అవకాశం ఇవ్వడం జరుగుతుంది.

## ఈ నెల ప్రయోగ చేసినవారు: యమున&సింధు, 10వ తరగతి

హలో ఫ్రెండ్స్! నేను ఈ రోజు మీకు చాలా సులభంగా, తక్కువ ఖర్చుతో అల్యూమినియం, ఆమ్లాలతోనూ, క్షారాలతోనూ జలిపే చర్యను ఎలా చేయవచ్చో మీకు చెపుతాను, మీరూ ట్రై చేయండి. చేస్తారు కదూ..........

**లక్ష్యం:** అల్యూమినియం ఆమ్లాలతో, క్షారాలతో జరుపు చర్యలను పరీక్షించుట.



**తీసుకున్నవి:** అల్యూమినియం తీగలు,(కరెంట్ స్థంభాలకు వేసేది), HCl, NaOH, sand Paper, పరీక్షనాళికలు, Test Tube Holder, అగ్గిపెట్టె, పరీక్షనాళిక స్టాండ్.



**చేసిన విధానం:**

1. నేను ముందుగా అల్యూమినియం తీగ తీసుకొని, sand Paper తో రుద్ది, ముక్కలు చేసాను.
2. పరీక్షనాళికలో కొన్ని ముక్కలు వేసి, HCl ని కలిపాను అంతే.
3. వెంటనే వాయువు వెలువడింది. వెలుగు తున్న అగ్గిపుల్లను ఆ వాయువు వద్దకు తీసుకెళ్లగానే "టప్" మని శబ్దం చేస్తూ ఆరిపోయింది. ఆ వాయువు 'హైడ్రోజన్' అని తెలిసింది.





4. తర్వాత మరో పరీక్షనాళికలో కొన్ని అల్యూమినియం ముక్కలు వేసి, NaOH కలిపాను.
5. ఇప్పుడు కొంచం నెమ్మదిగా చర్య జరిగి, వాయువు వెలువడింది. వెలుగు తున్న అగ్గిపుల్లను ఆ వాయువు వద్దకు తీసుకెళ్లగానే "టప్" మని శబ్దం చేస్తూ ఆరిపోయింది. ఆ వాయువు 'హైడ్రోజన్' అని తెలిసింది.

**పరిశీలనలు:** అల్యూమినియం ఆమ్లాలతోనూ, క్షారాలతోనూ చర్య జరిపి 'హైడ్రోజన్' ని విడుదల చేసింది.

ఇందులోని **రసాయన చర్య:**

1. $2Al$(ఘ) + $6HCl$(ద్ర) → $2AlCl_3$(ద్ర) + $3H_2$(వా)
2. $2Al + 2NaOH + 2H_2O \rightarrow 2NaAlO_2 + 3H_2$

**ముఖ్యగమనిక:** ఉపాధ్యాయుల సమక్షంలోనే చేయండి.

**ఈ చిన్ని ప్రయోగాన్ని చేస్తారు కదూ!**

**వచ్చే నెలలో మరో ప్రయోగంతో మళ్ళీ కలుద్దాం....... ఇక సెలవ్**

# సులభంగా గణితం నేర్చుకుందాం!



వి.వేణుగోపాల్ రాజు,SA
ZPHS
RAJESWARAPURAM

మన పాఠశాలల్లో చాలా మంది విద్యార్థులకు గణితంలో చతుర్విధ ప్రక్రియలు సరిగా రావడం లేదు. వాటి కోసం రకాల కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకుండా పోతుంది. గణితం వచ్చిన వాడికి అన్ని సబ్జెక్టులు సులభంగా వస్తాయని ఎన్నో పరిశోధనలలో తేలింది. చిన్న చిన్న టెక్నిక్స్ తో పెద్ద పెద్ద లెక్కలను సులువుగా ఎలా చేయవచ్చో ఈ శీర్షిక ద్వారా పిల్లలకు చేరితే మనం కొంత వరకు విజయం సాధించిన వారమౌతాం.

కాబట్టి ఈ శీర్షికలో ప్రతి నెలా గణిత చతుర్విధ ప్రక్రియలలో ఏదో ఒక దానికి చిట్కాలను వివరించడం జరుగుతుంది.

## 5చే భాగించడం ఇంత సులభమా!

24368 ÷ 5 విలువ ఎంత అనగానే "అబ్బో అంత పెద్ద లెక్క వెంటనే ఎలా చెప్తారు" అని అంటారు కానీ చాలా సులభంగా చెప్పవచ్చు. అదెలా అంటారా....

**ఉదాహరణ: 1**

32÷5 = ?

**ఉదాహరణ: 2**

126÷5 =?

దేనినైనా "5" చే భాగించాలి అంటే మొదట ఇచ్చిన సంఖ్యను 2చే గుణించాలి లేదా రెట్టింపు చెయ్యాలి. వచ్చిన సంఖ్యలో ఒకట్ల స్థానంలోని అంకెకు ముందు డెసిమల్ పాయింట్ పెడితే సరి. భాగాహారం అయిపోయినట్లే.

ఉదాహరణ: 1ని చూద్దాం...

32÷5

32,ని 5చే భాగించాలి అంటే మొదట ఇచ్చిన సంఖ్యను 2చే గుణించాలి లేదా రెట్టింపు చెయ్యాలి. 32ని 2చే గుణిస్తే 64 వస్తుంది. ఇప్పుడు ఒకట్ల స్థానంలోని అంకె "4"కి ముందు పాయింట్ పెడితే సరి అంటే జవాబు 6.4 అన్నమాట. అంతే భాగాహారం అయిపోయినట్లే.

ఉదాహరణ: 2ని చూద్దాం...

126÷5

126, ని 5చే భాగించాలి అంటే మొదట ఇచ్చిన సంఖ్యను 2చే గుణించాలి లేదా రెట్టింపు చెయ్యాలి. 126ని 2చే గుణిస్తే 252 వస్తుంది. ఇప్పుడు ఒకట్ల స్థానంలోని అంకె "2"కి ముందు పాయింట్ పెడితే సరి అంటే జవాబు 25.2 అన్నమాట. అంతే భాగాహారం అయిపోయినట్లే.

**ఈజీగా ఉందా! వచ్చేనెల మరో చిట్కాతో మళ్ళీ కలుద్దాం. ఇక సెలవ్.**

మీ వేణుగోపాల్ రాజు

# అద్భుత యంత్రం



డి.జయమ్మ, SA
ZPHS RAJESWARAPURAM



మన శరీరం మాంసపు ముద్దతో తయారైన ఒక అద్భుత యంత్రం. ఈ యంత్రంలో అనేక వ్యవస్థలున్నాయి.


అవి, జీర్ణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, రక్త ప్రసరణ వ్యవస్థ, కండర వ్యవస్థ, అస్థి పంజరవ్యవస్థ, నాడీ వ్యవస్థ, శోష రస వ్యవస్థ, అంతస్రావి వ్యవస్థ, ప్రత్యుత్పత్తి వ్యవస్థ, విసర్జన వ్యవస్థ, వ్యాధినిరోధక వ్యవస్థ. గత నెలలో చెప్పినట్లు ఒక్కొక్క అవయవ వ్యవస్థ గూర్చి ఒక్కొక్క నెల వివరంగా తెలుసుకొందాం.

ఈ నెలలో మనం మన జీర్ణవ్యవస్థ గురించి తెలుసుకుందాం.



**గత సంచిక తరువాయి...........**

**"బోలస్" అనే జిగురు ముద్ద పెరిస్టాలిటిక్ చలనం ద్వారా జీర్ణాశయం లోనికి పోతుంది.**



**జీర్ణకోశం** లేదా **జీర్ణాశయం** (Stomach) ఉదరములో ఆహారం చేరు మొదటి భాగము . జీర్ణక్రియలో రెండవభాగం ఇక్కడ జరుగుతుంది. ఇది అన్నవాహికకు చిన్న ప్రేగుకి మధ్య ఉంటుంది. ఉదరంలో ఎడమవైపున ఉండే సంచి వంటి నిర్మాణం. ఇది మన జీర్ణాశయంలో మూడు గదులు, నెమరువేసే జంతువుల్లో నాలుగు గదులుగా ఉంటుంది. మన జీర్ణాశయంలో సుమారు 35 మిలియన్ల జఠర గ్రంథులుంటాయి. ఈ జఠర గ్రంథులు జఠర రసాన్ని ఉత్పత్తిచేస్తాయి. జఠర రసం చిక్కగా, తేటగా, ఎండుగడ్డి రంగులో ఉండే ద్రవం. ఇక్కడ జఠర రసము మరియు కొన్ని ఎంజైమ్లు ఆహారంతో కలుస్తాయి .ఇందులో హైడ్రోక్లోరిక్ ఆమ్లం, పెప్సిన్ మరియు రెనిన్ అనే ఎంజైములు ఉంటాయి. ఖాళీకడుపుతో ఉన్నప్పుడు 50 మిలీ. సామర్థ్యం ఉన్న జీర్ణకోశం పూర్తి భోజనం . తర్వాత నీరుతో కలిసి3.5 లీటర్లు వరకు సాగుతుంది. జఠర రసంలోని HCl ఆహారంలోని బ్యాక్టీరియాను చంపుతుంది. HCl చైతన్య రహిత పెప్సినోజన్‌ను పెప్సిన్‌గా మారుస్తుంది. పెప్సిన్‌తోపాటు లైపేజ్ అనే ఎంజైమ్ కూడా ఉంటుంది. పెప్సిన్.. ప్రోటీన్‌లను విశ్లేషించి పెప్టోనులు, ప్రోటియేస్‌లుగా మారుస్తుంది. లైపేజ్‌లు.. కొవ్వులను కొవ్వు ఆమ్లాలుగా, గ్లిజరాల్‌గా మారుస్తాయి. జీర్ణాశయంలోని కండరాల సంకోచ, సడలికల వల్ల ఘనరూప ఆహారం పాక్షిక ద్రవస్థితిలోకి మారుతుంది. దీనిని 'కైమ్' అంటారు. ఇక్కడ ఆహారం మూడు నుంచి నాలుగు గంటలు ఉంటుంది. జీర్ణవ్యవస్థ నుంచి గాస్ట్రిన్, సెక్రటిన్, విల్లికైనిన్, ఎంటరోకైనిన్, కొలిసిస్టోకైనిన్ అనే హార్మోన్లు స్రవిస్తాయి. గాస్ట్రిన్ జీర్ణాశయం నుండి జఠరరసం ఉత్పత్తిలో జీర్ణాశయం కదలికలకు తోడ్పడుతుంది. జీర్ణాశయంలో పిండి పదార్థాలు జీర్ణం కావు. జీర్ణాశయంలో నుండి ఆంత్రమూలంలోకి హైడ్రోక్లోరిక్ ఆమ్లం వెళ్లడానికి సెక్రటిన్ సహాయపడుతుంది. చిన్నపేగులో ఉత్పత్తయ్యే ఎంటరోకైనిన్ ఆంత్రరసం ఉత్పత్తికి తోడ్పడుతుంది.

ఇక సెలవ్

మీ జయమ్మ

"విజయం సాధించాలంటే మొదట చేసే పనిని ప్రేమించాలి"

- శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య



# గణిత శాస్త్రవేత్తలు – సేవలు



MD.SUJATH ALI, SA
ZPHS RAJESWARAPURAM


## హాయ్ పిల్లలూ !

ఈరోజు మనం మన లెక్కల పుస్తకాలలో తరచుగా వచ్చే గణిత శాస్త్రవేత్త ల గురించి మరియు వారు ప్రపంచానికి అందించిన గణిత సేవల గురించి తెలుసుకుందామా !!!


## ప్రముఖ గణిత శాస్త్రవేత్తలు - వారి గణిత సేవలు (PART-2)



**మర్యం మీర్జా ఖని (క్రీ.శ.1977-2017) :** ఈమె ఇరాన్ దేశంలోని టెహ్రాన్ నగరంలో జన్మించింది. 1994 సం.లో ఇంటర్నేషనల్ మాథమెటికల్ ఒలంపియాడ్ లో బంగారు పతాకాన్ని సాధించింది. అలా సాధించినమొట్ట మొదటి మహిళా విద్యార్థి ఈమె. అమెరికా లోని ప్రిన్సన్ విశ్వవిద్యాలయం లో పరిశోధనలు చేస్తూ ప్రొఫెసర్ గా పనిచేసింది. గణితానికి నోబెల్ పతకంలా భావించే"FIELDS MEDAL"గెలిచిన తొలి మహిళా గణితశాస్త్రవేత్త.




**పైథాగరస్ (క్రీ.పూ.570-495) :** పైథాగరస్ గ్రీస్ లో జన్మించాడు. గ్రీకు తత్వవేత్త మరియు ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు. మనందరికీ తెలిసిన లంబకోణ త్రిభుజంలో కర్ణం$^2$ = భుజం$^2$ + భుజం$^2$ అనే పైథాగరాస్ సిద్ధాంతాన్ని కనుగొన్నాడు. ఇంకా ఖగోళ శాస్త్రంలోను ముఖ్యమైన అంశాలు కనుగొన్నాడు.



**థామస్ ఫిన్కే (క్రీ.శ.1561-1656) :** థామస్ ఫిన్కే డెన్మార్కు లో జన్మించాడు. ఇతను"స్పర్శరేఖ"అనే పదాన్ని 1583 సం.లో ప్రవేశ పెట్టాడు.Tangent (స్పర్శ రేఖ) అనే పదం"టాన్ గ్రీ"అనే లాటిన్ భాష నుండి తీసుకోబడింది




**రెనె డెకార్టె (క్రీ.శ.1596-1650) :** రెనె డెకార్టె రేఖాగణిత, బీజగణితాలను ఏకం చేస్తూ నిరూపక రేఖాగణితం లేదా వైశ్లేషిక జ్యామితి అనే గణిత శాఖకు మూల పురుషుడైయ్యాడు. ఇతని గౌరవార్థం కార్టిజియన్ రేఖాగణితం అని పేరుపెట్టారు. "Discourse on the method"అనే గ్రంథం రాసారు. వర్గ మూలానికి మొదటి సారిగా "√ " గుర్తును ఉపయోగించాడు.

మీ **అలీ**

## అక్షరాలతో బొమ్మలు గీద్దాం...

ఈ శీర్షికలో ఆంగ్ల అక్షరాలతో బొమ్మలను ఎలా గీయవచ్చో నేర్చుకుందాం. రెండు రాష్ట్రాలలోని విద్యార్థులెవరైనా పంపవచ్చు. బాగుంటే ప్రచురిస్తాం. త్వరగా పంపండి. ఈరోజు "A" తో బొమ్మ ఎలా గీయ వచ్చో చూద్దాం....





# తెలుసుకుందామా!



వీరాంజనేయులు, SA
ZPHS RAJESWARAPURAM

**గత సంచిక తరువాయి......**

**ఐక్యరాజ్య సమితి చార్టర్:** ఐక్యరాజ్య సమితి చార్టర్ ఐక్యరాజ్య సమితి ప్రజలైన మేము అనే పదాలతో ప్రవేశిక ప్రారంభమౌవుతుంది.

ఐక్యరాజ్య సమితి ప్రజలైన మేము

- మన జీవితకాలంలో రెండుసార్లు మానవజాతికి చెప్పలేని దుఃఖాన్ని తెచ్చిపెట్టినటువంటి యుద్ధముల నుండి తరువాతి తరాలను రక్షించడానికి, మరియు
- మానవ ప్రాథమిక హక్కులపై, వ్యక్తి యొక్క గౌరవం మరియు విలువలపై, మరియు చిన్న, పెద్ద దేశాలలోని పురుషుల మరియు మహిళల సమాన హక్కులపై, విశ్వాసం నింపుటకు
- ఒప్పందాలు మరియు అంతర్జాతీయ చట్టం యొక్క ఇతర వనరుల నుండి ఉత్పన్నమయ్యే బాధ్యతలకు న్యాయం మరియు గౌరవం ఉన్న పరిస్థితులను ఏర్పాటు చేయడానికి
- స్వేచ్ఛగా సామాజిక పురోగతిని మరియు మంచి జీవన ప్రమాణాలను ప్రోత్సహించడానికి, కృషి చేస్తాం అని వుంటుంది.


**ఐక్యరాజ్య సమితి ప్రధానాంగాలు:** ఆరు ప్రధాన అంగాలు ఉన్నాయి. అవి

1.భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్)
2. సాధారణ సభ (జనరల్ అసెంబ్లీ)
3. ఆర్థిక సామాజిక మండలి(ఎకనామిక్ & సోషల్ కౌన్సిల్)
4. సచివాలయం (సెక్రటేరియట్)
5. ధర్మకర్తృత్వ మండలి (ట్రస్టీషిప్ కౌన్సిల్)
6. అంతర్జాతీయ న్యాయస్థానం



భద్రతామండలి(సెక్యూరిటీ కౌన్సిల్): ఐరాస అంగాల్లో ఇది ప్రధాన అంగం. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ లో వుండి. ఇది సమితి కార్యనిర్వాహక శాఖ. ప్రపంచ శాంతిభద్రతలు చూసుకోవడం దీని పని. ప్రారంభంలో దీనిలో 5 శాశ్వత, 6 అశాశ్వత సభ్యదేశాలు ఉండేవి. 1965లో 5 శ్వాశత, 10 అశాశ్వత సభ్యదేశాలుగా మార్చారు. అశాశ్వత సభ్యదేశాలను సాధారణ సభ రెండేండ్లకోసారి ఎన్నుకుంటుంది. దీనిలోని శ్వాశత సభ్య దేశాలకు (రష్యా, చైనా, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్) వీటో అధికారం ఉంది. దీని అధ్యక్షుడి పదవీ కాలం ఒక నెల. ఈ నెల(అక్టోబర్) దక్షిణాఫ్రికా వారు అధ్యక్ష పదవిని చేపడతారు. దీనిలోని సభ్యదేశాలు ఆంగ్ల అక్షర క్రమాన్ని అనుసరించి ఒక నెలపాటు అధ్యక్ష పదవిని నిర్వహిస్తాయి. భారత్ భద్రతామండలిలో సభ్యదేశంగా ఇప్పటి వరకు ఏడుసార్లు ఎన్నికయ్యింది. 1951, 67, 72, 77, 84, 91 చివరిగా 2011 జనవరి 1న ఎన్నికైంది. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణల కోసం నియమించిన ఆనంద్ పన్యారాచూన్ (థాయిలాండ్) కమిషన్ భద్రతామండలి సభ్యుల సంఖ్యను 15 నుంచి 24కి పెంచాలని సిఫార్సు చేసింది. అదనపు దేశాలకు వీటో ఉండదని ఈ కమిషన్ స్పష్టం చేసింది. 60 కి పైగా ఐక్యరాజ్య సమితిలోని సభ్య దేశాలు దీనిలో సభ్యులు కాలేదు. దేశం యొక్క ప్రయోజనాలను ప్రభావితం చేస్తుందని కౌన్సిల్ భావించినప్పుడు, ఐక్యరాజ్య

సమితిలో సభ్యత్వం వుండి భద్రతా మండలిలో సభ్యత్వం లేని దేశం ఓటు లేకుండా, దాని చర్చలలో పాల్గొనవచ్చు. కౌన్సిల్ చేత పరిగణించబడుతున్న వివాదానికి ఐక్యరాజ్యసమితిలో సభ్యులు మరియు సభ్యులు కానివారు ఇద్దరూ ఉంటే, కౌన్సిల్ చర్చలలో ఓటు లేకుండా పాల్గొనడానికి ఆహ్వానించబడవచ్చు కానీ సభ్యత్వం లేని దేశం పాల్గొనడానికి కౌన్సిల్ షరతులను విధిస్తుంది.




కౌన్సిల్ తన మొదటి సమావేశాన్ని 17 జనవరి 1946 న నిర్వహించింది. ఇందులోని సభ్యులకు ప్రాంతాల వారీగా వారి స్థానాలు పటంలో చూపినట్లుగా వుంటాయి. ● ఆఫ్రికా దేశాలు, ● ఆసియా పసిఫిక్ దేశాలు, ● తూర్పు ఐరోపా దేశాలు, ● లాటిన్ అమెరికా దేశాలు, ● దక్షిణ ఐరోపా దేశాలు

**వచ్చే నెల మరో దాని గురించి ........**

**ఇక సెలవ్ .......**


**మీ వీరాంజనేయులు**

## పజిల్ – 2 సమాధానాలు

సెప్టెంబర్ నెల "మాబడి" లోని పజిల్ – 2 కి సమాధానాలు రెండు రాష్ట్రాలలోని విద్యార్థుల అనూహ్య స్పందన వచ్చినందుకు మాకు చాలా సంతోషంగా వుంది. సెప్టెంబర్ 27వ తేదీ వరకు అందిన వాటిలో మా 'కీ' ప్రకారం సరియైన సమాధానాలు రాసిన వారు:

K. గంగోత్రి X, KGBV పోచంపల్లి;(లాటరీ ద్వారా బహుమతి పొందినవారు) B.రమేష్ X, నల్గొండ; Y. రాధిక IX, విజయనగరం; కె. మానస X, వైజాగ్ వి.నవ్య IX, ఆదిలాబాద్; వై.నాగరాజు X, మధిర; పి.రమ X, కావలి; వై. రమ్య X, నెల్లూరు; ఆర్.యమున X, కరీంనగర్; కె.రవి X, భద్రాద్రి.


గమనిక: బహుమతి అందిన వెంటనే మీ ప్రధానోపాధ్యాయునిచే అందించి,ఫోటోను మాకు పంపగలరు. వచ్చే సంచికలో ప్రచురిస్తాం.





**మీకు తెలుసా! :** మన శరీరంలో అతి బలమైన కండరాలు ఏవి?

**జవాబు:** మన కండరాల బలాన్ని రకరకాలుగా కొలుస్తారు. మనకు ఎక్కువ శక్తినిచ్చే కండరం ఏది అంటే, మన కాలి పిక్క కండరం లేదా మడమ కీలును మడుచు కండరం విజేత అవుతుంది. అలాగే ఎక్కువ ఒత్తిడిని కలిగించే కండరం ఏది అంటే, దవడ కండరం లేదా మాసెటర్ విజేత అవుతుంది. మన దవడ 200 పౌండ్ల లేదా 890 న్యూటన్ల శక్తితో దంతాలను మూసివేయగలదు!

కాలి పిక్క కండరం




దవడ కండరం



150వ గాంధీ జయంతి సందర్భంగా

# స్పెషల్ స్టోరీ



సత్యం, అహింసలు మూర్తీభవించి ప్రభవించిన వ్యక్తిగా విశ్వమంతటా ఖ్యాతినార్జించిన మన జాతిపిత మహాత్మాగాంధీ గారి 150వ జయంతిని మనందరం అక్టోబర్ 2 న జరుపుకుంటున్నాం.

గాంధీజీ యొక్క మహిమాన్వితమైన వ్యక్తిత్వాన్ని గురించి చెప్పడం నాకు చాలా కష్టమైన పని అయినప్పటికీ నాకు తెలిసింది మీముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. ఆయనది మోహన రూపమేమీ కాదు, బక్క చిక్కిన శరీరం. కానీ ఎటువంటి క్రూరత్వానికి లొంగని అచంచలమైన శక్తి కలవాడు.

గాంధీజీ శాంతియుతంగా, ఒక్క బొట్టు నెత్తురు కూడా చిందించకుండా పరాయిపాలనను అంతమొందించిన జాతీయ వీరుడు. విశ్వమంతటా మానవ సంబంధాలను, అంతర్జాతీయ సహకారాన్ని వ్యాప్తి చేసేందుకు శాశ్వత సూత్రాల్ని చెప్పిన ధీరుడు. ఉన్నతమైన ఆదర్శాలను పాటించి, ఫలితం పొందేందుకు అనుసరించాల్సిన మార్గాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని చాటి చెప్పిన మహనీయుడు. "ఫలితం ఒక వృక్షమైతే, సాధనామార్గం ఒక విత్తనం. విత్తనానికి, వృక్షానికి వున్న సంబంధమే, సాధనామార్గానికీ సాధించే ఫలితానికీ వుంటుంది."

**సమయపాలన:**

ప్రజాజీవితానికి సంబంధించిన ప్రతి అంశంపైన అంతో ఇంతో ప్రభావం చూపే మహాత్ముడి దినచర్యలో ఆహారం, నిద్ర, ప్రార్థన, ఏకాంతవాసం, వ్యాయామం మొదలైనవన్నీ నిర్ణీత సమయాల్లోనే జరిగేవంటే ఆశ్చర్యం వేస్తుంది. వీటన్నింటికీ వ్యవధి కూడా వుండేది. నిద్రలేవడానికి పవిత్రమైన వేళగా మన మహర్షులు చెప్పిన బ్రహ్మ ముహూర్తంలో, అంటే ఉదయం నాలుగు గంటలకు, ఆయన మేల్కొనేవారు. ప్రార్థన చేసిన అనంతరం వాకింగ్ కి వెళ్ళేవారు. ఆ సమయంలో ఆయనతో ఒక స్నేహితుడు కాని, వ్యాపారవేత్త గానీ, ఆయన అడుగుజాడలలో నడిచే అనుచరుడు గానీ ఎవరో ఒకరు తప్పక వుండే వారు.

తిరిగి వచ్చిన తర్వాత ఆయన దిన చర్య ప్రారంభం అయ్యేది. ఒక అనుచరుడు ఆయనకు మర్దన చేస్తుంటే, తనను కలవడానికి వచ్చిన వారితో మాట్లాడుతుండే వారు. ఈ విధంగా ప్రతీది టైం ప్రకారం చేసేవారు.

**సత్యం, అహింస రెండు కళ్ళు:**

గాంధీ కి సత్యం, అహింస రెండు కళ్ళు. వాటికి ప్రధాన ఆశయాలు తొమ్మిది వున్నాయి. దొంగ తనం చేయక పోవటం, ఉచితంగా తీసుకోక పోవటం, బ్రహ్మ చర్యం, జిహ్వను నియంత్రించటం, శరీర శ్రమ, భయం లేకుండా వుండటం, స్వదేశీ భావన, అస్పృశ్యతా నివారణ, సర్వ ధర్మ సమభావం. మహాత్ముడి దృష్టిలో సత్యమే దైవం.

**సత్యాగ్రమనే ఆయుధం:**

తన సత్యాగ్రహమనే ఆయుధాన్ని ఒకవైపు మన జాతి ప్రత్యర్థిపైన అయిన శత్రువుపై ప్రయోగించాడు. మరోవైపు మన సమాజంలో శతాబ్దాలుగా పేరుకుపోయిన సామాజిక రుగ్మతలపైన, ఘోర దురాచారాలపైనా ప్రయోగించాడు.

**అస్పృశ్యతను వ్యతిరేకించిన గాంధీజీ:**

అంటరానివారుగా ముద్రవేసి, సమాజానికి దూరంగా శతాబ్దాలుగా వెలివేసిన దళిత ప్రజల సముద్ధరణకు,

అస్పృశ్యతా నిర్మూలనకు అహర్నిశలు గాంధీజీ కృషిచేశాడు. అస్పృశ్యులకు ఆయన హరిజనులు అని పేరు పెట్టారు. అంటే వారు దేవుని సంతానం అని ఆయన భావన. అస్పృశ్యతా నిర్మూలనా ప్రచారం కోసం 'హరిజన్' పత్రికను ప్రారంభించారు.

**ఆధునిక యంత్రాలపై ఆవేదన:**

బ్రిటిష్ వారు ఇండియాలో ప్రవేశపెట్టిన పరిశ్రమలూ, యంత్రాల వలన మన దేశంలో చేతి వృత్తులు ధ్వంసమై అనేక రంగాలలో పనిచేస్తున్న ప్రజలు నిరుద్యోగులుగా మారతారని గాంధీజీ అభిప్రాయం.


"సహాయం చేస్తే మరచిపో, సహాయం పొందితే గుర్తుంచుకో" – మహాత్మా గాంధీ



ఎన్నో చేతి వృత్తులను యాంత్రీకరణ నాశనం చేసిందని, లక్షలాది ప్రజల పొట్టకొట్టి నిరుద్యోగులుగా మార్చిందని ఆయన ఆవేదన చెందాడు.

ఆధునిక సాంకేతిక ఉత్పత్తులలో ప్రతిదాన్నీ ఆయన వ్యతిరేకించారని చెప్పలేము కానీ, అధిక మొత్తంలో నిరుద్యోగులుగా మార్చే యాంత్రీకరణను, భారీ పరిశ్రమలనే ఆయన నిరాకరించాడు.


'భారత జాతి ఆరు లక్షల గ్రామాలలో నివసిస్తున్నది కనుక గ్రామమే మన ఆర్థిక వ్యవస్థకు ప్రాతిపదిక కావాలి. ఏ గ్రామానికి ఆ గ్రామం తమ నిత్యావసరాలన్నింటిని ఉత్పత్తి చేసుకొని స్వయం పోషకం కావాలి. స్వయం ఆధారితం కావాలి. అటువంటి గ్రామ స్వరాజ్యమే దేశ స్వాతంత్ర్య సాధనా లక్ష్యం కావాలి' అని గాంధీ భావించారు.



"He lifted us up, from dust and made men out of us" అని గాంధికి అసలైన వారసుడు మొరార్జీ దేశాయ్ అన్నారు.



"దేశాభిమానమ్మునుద్దీపింప జేయు మంత్రంబు వందే మాతరమ్ము" అని జాతీయ కవి మంగిపూడి వెంకటేశ్వర శర్మ గారు తెలిపారు.



"మహాత్ముడు ఒక అద్భుతం. ఇలాంటి వ్యక్తి భూమిపై జన్మించాడు అంటే, భవిష్యత్తులో జనం నమ్మరేమో" అన్నాడు విజ్ఞాన శాస్త్ర వేత్త ఆల్బర్ట్ ఐన్ స్టీన్.



"మహాత్ముని అహింస, సహనాన్ని సాహసోపేతంగా అనుసరించి వుంటే - ప్రపంచంలో ఇంత సంక్షోభం వుండేది కాదు. కాశ్మీర్ యుద్ధం, ఆటంబాంబులతో పనీ వుండేది కాదు" అన్నాడు Tom Alter అనే ముంబాయి కళా కారుడు .



"గాంధీ ని భారతీయులు మర్చి పోయారు. గాంధి లాంటి మనిషి అంతకు ముందు లేరు. తర్వాత రారు" అన్నారు ప్రఖ్యాత నర్తకి మృణాళినీ సారాభాయ్ .

## అహింస పై గాంధీ గారి అభిప్రాయం:

"Non violence is the greatest and the most active force in the world. It is more positive than electricity more powerful than either, a force superior to all the forces. Truth is my god. Non violence is the means of realizing him. The full and proper meaning of brahma charya is search of Brahmam. We are all sparks of the same fire, the children of the same god."

1905 లో నార్వే -స్వీడెన్ యుద్ధం అహింసా సిద్ధాంతం వల్లనే ఆగి పోయింది .

1920-36 లో న్యూజిలాండ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం కూడా అహింసా పద్ధతి లోనే సాగింది .

1960 లో అమెరికా గాంధి అని పిలువబడే మార్టిన్ లూథర్ కింగ్ కూడా నీగ్రో జాతి ప్రజల, ఆర్థిక సామాజిక రాజకీయ సమస్యలను అహింసా విధానం లోనే పరిష్కరించారు.

1917లో బీహార్ లోని చంపారాన్ రైతుల ఉద్యమం, 1928లో గుజరాత్ లోని బార్డోలి లో ఆర్థిక సమస్యలు అహింసా విధానంవల్లే పరిష్కరించబడ్డాయి.

గాంధి ఆలోచనల ఫలితంగానే బేసిక్ విద్య, పనిద్వారా విద్య, స్త్రీలకు విద్య ఆచరణ లోకి వచ్చాయి .

"SVADESHEE WITHOUT KHADDAR is like body without life" అన్నారు గాంధి

"ఒకరిపై చూపే ప్రేమతో కూడిన సేవే నిజమైన ఆరాధన" అన్నారు గాంధి

ఈ సంచిక విడుదలయ్యే సరికే మహాత్మా గాంధీ జయంతి జరుపుకొనివుంటారు. కొంత ఆలస్యంగానైనా ఆ మహాత్ముని ప్రభావాన్ని ఒక్కసారి గుర్తు చేసుకొందామని ఈ ప్రయత్నం.

మీ **ఆకు** (ఆదిత్య కుమార్)



**"సత్యం ఒక్కటే జీవితాన్ని సన్మార్గంలో తీసుకొని వస్తుంది" - మహాత్మా గాంధీ**

# ఈ నెలలో పుట్టిన నేను పెద్దయ్యాక....

హాయ్ ఫ్రెండ్స్! ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకుంటున్న మా విద్యార్థులు వారి మనోభావాలను ఈ శీర్షిక లో తెలియజేస్తారు. ముందుగా వీరికి జన్మదిన శుభాకాంక్షలు. ఐతే ప్రతి నెలా చాలా మంది పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటారు. కాబట్టి వారిలో క్రమం తప్పకుండా బడికి వచ్చే వాళ్ళకు, చదువులో చురుకుగా వుండే వాళ్ళకు, ఆటలలో పాల్గొనే వాళ్ళకు ముందు ప్రాధాన్యత వుంటుంది.



హాయ్ ఫ్రెండ్స్, నాకు జన్మనిచ్చిన అమ్మ అంటే చాలా ఇష్టం కానీ మా అమ్మకు నేను ఏమీ ఇవ్వలేదు కాబట్టి నేను బాగా చదివి **టీచర్** అయ్యి, మా అమ్మను బాగా చూసుకుంటాను.

**మీ స్నేహితుడు: అశోక్,10వ తరగతి.**

హాయ్ ఫ్రెండ్స్, నాకు జన్మనిచ్చిన మా అమ్మకు నేను రుణపడి ఉంటాను. నాకోసం మా అమ్మా నాన్న ఎంతో కష్టపడుతున్నారు. నేను బాగా చదువుకొని **డాక్టర్** అవ్వాలి అనుకుంటున్నాను. నేను మా అమ్మా నాన్నలను బాగా చూసుకుంటాను. వారికి ఏ కష్టం రాకుండా చూస్తాను.

మీ **వివేక్, 10వ తరగతి**







హలో ఫ్రెండ్స్, నన్ను ఈ విశ్వంలోకి తీసుకొచ్చి, నాకు ఈ పాత్రను ఇచ్చినందుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు జీవితాంతం రుణపడి ఉంటాను. నేను పుట్టిన దగ్గర నుండి ఈ స్థాయి వరకు వచ్చేంత వరకు నా అవసరాలు తీర్చారు. వారి అవసరాలను తీర్చేందుకు పెద్దయ్యాక **టీచర్** అవుతాను. వారి కష్టాలను తీర్చాలని నా కోరిక.

మీ **Ch. యమున 10వ తరగతి**

హాయ్, నాకు అమ్మ అంటే చాలా చాలా ఇష్టం. అమ్మకోసం నేను ఏమైనా చేస్తాను. నేను పెద్దయ్యాక టీచర్ అయ్యి, అమ్మ నాన్న లను చక్కగా చూసుకుంటాను. సమాజానికి సేవ చేస్తాను.

మీ **దివ్య, 8 వ తరగతి**



నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు నమస్కారాలు. వారు నాకు జన్మనిచ్చినందుకు వారికి కృతజ్ఞతలు. మా అమ్మానాన్నలకు ఎల్లప్పుడూ నేను రుణపడి ఉంటాను. నేను భవిష్యత్తులో **లెక్కల ప్రొఫెసర్** అవ్వాలని అనుకుంటున్నాను. అమ్మ నాన్నలను ఎప్పుడూ కష్ట పెట్టనని మాటిస్తున్నాను.

మీ **Sk.సమీరా 10వ తరగతి**

డియర్ ఫ్రెండ్స్, మా అమ్మ అంటే చాలా ఇష్టం. అమ్మ నాకోసం ఏమైనా చేస్తుంది. నేను పెద్దయ్యాక **పోలీస్** అయ్యి, అమ్మ నాన్న లను చక్కగా చూసుకుంటాను. అందరికీ సేవ చేస్తాను. మీ **ఉదయ్, 7వ తరగతి**







హాయ్ ఫ్రెండ్స్, నేను మా అమ్మ కడుపునా పుట్టడం నా అదృష్టం. నాకు అమ్మ అంటే చాలా ఇష్టం. అమ్మ కోసం ఏమైనా చేస్తాను. పెద్దయ్యాక డాక్టర్ అయ్యి, అమ్మానాన్నలను చక్కగా చూసుకుంటాను.

మీ **తరణి. 7వ తరగతి**

నాకు మా అమ్మ అంటే చాలా ఇష్టం. అమ్మ అనే పదం లో రెండు అక్షరాలు ఉంటాయి అనే కానీ మనకు అమ్మే దైవం. నవమాసాలు మోసి మనలాంటి వాళ్లకు జన్మనిస్తుంది. అనుక్షణం మన గురించి మన బాగోగుల గురించి ఆలోచిస్తూ ఉంటుంది. మనం ఎన్ని తీట పనులు చేసినా అమ్మ మనల్ని ఏమీ అనదు. అమ్మ మన కోసం తన జీవితాన్ని ఇస్తుంది. నేను పెద్దయ్యాక IAS అయ్యి మా కుటుంబాన్ని మంచిగా చూసుకుంటాను, ప్రజలందరికీ సేవ చేస్తాను, మీ **జి.నితిన్, 8వ తరగతి**



# ఇంగ్లీషులో మాట్లాడదాం రండి



G.SRINU, SA
ZPSS RAJESWARAPURAM


హాయ్ ఫ్రెండ్స్!

ఆంగ్ల మాధ్యమం లో చదివే పిల్లలు ఆంగ్లాన్ని స్కూల్ లోనే నేర్చుకొంటారు. మనం వారితో ఇంట్లో తెలుగు లోనే మాట్లాడుతున్నాం. పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడకపోవడానికి ఇది ఒక కారణం. వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం. ఈ నాలుగు ప్రక్రియల ద్వారా మాత్రమే ఒక భాష ను నేర్చుకోగలం. మన స్కూల్స్ లో దీన్ని తలకిందులు చేసి.... అంటే ముందుగా రాయడం తో ఇంగ్లీష్ భాష నేర్పుతారు . అందుకే పిల్లలు సరిగా ఇంగ్లీష్ నేర్చుకోరు. అదేంటి అంటే "మీరు ఇంట్లో కూడా ఇంగ్లీష్ లో మాట్లాడితేనే పిల్లలకు ఇంగ్లీష్ వస్తుంది" అంటారు. అలాంటి గురువులకు ఇలా చెప్పాలి, "తల్లి పిల్లలకు భాష నేర్పించినట్టే, అంటే పిల్లలతో చిన్న చిన్న మాటలతో మాట్లాడడం...... వారు దాన్ని తిరిగి చెప్పేలా చెయ్యడం......బాషా బోధన ఇలా జరగాలి అని."

ఇకపోతే మనం ఇపుడు పైన చెప్పినట్లుగా ముందుగా వినడం, మాట్లాడడం,చదవడం, రాయడం క్రమంలో వెళదాం. మరి మొదటిది వినడం అన్నారు గదా! వినడానికి ఆడియో ఇవ్వకుండా రాసిస్తే ఎలాగా అనుకోకండి. ఆడియో ఇక్కడ ఇవ్వలేం కదా! క్రింద ఇచ్చినవి మీ ప్రక్కన ఇంగ్లీష్ వచ్చిన వారిని చెప్పమనండి, మీరు వినండి, తిరిగి వారితో మాట్లాడండి, ఆ తర్వాత చదవండి, రాయండి. అంతే సింపుల్ గా ఇంగ్లీష్ లో మాట్లాడటం అలవాటు అవుతుంది. చేస్తారు కదూ......................

(గత సంచిక తరువాయి) **బొమ్మలతో మొదలుపెట్టాను. బొమ్మలే మీకు చాలా నేర్పిఉంటాయి. ఆ సంభాషణ కొనసాగిద్దాం........**


it is = it's    is not = isn't




దీనిని మీరు ప్రాక్టీస్ చేయండి......


వచ్చే నెలలో మళ్ళీ కలుద్దాం....      మీ శ్రీను

**"If you want to shine like a sun, first burn like a sun"**
**- APJ ABDUL KALAM**





# కవితలు రాద్దాం రండి.......



హాయ్ ఫ్రెండ్స్,

పిల్లలకు భాషా మాధుర్యాన్ని తెలపాలని, వారిలో భాషా నైపుణ్యాన్ని పెంచాలని, భాష పట్ల అభిరుచి పెంచాలని ఈ శీర్షికను ప్రారంభిస్తున్నాం. ఇందులో పిల్లలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాసిన కవితలను ప్రచురించడం జరుగుతుంది. ముఖ్యంగా పిల్లలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. మొదటి సంచిక కాబట్టి ఉపాధ్యాయులవే ఎక్కువగా ఇవ్వడం జరిగింది.



## తాళంచెవి

ఏమో
రాత్రికి అతను
కొన్ని జలపాతాలను
మరికొన్ని పూతోటలను
ఇంకొన్ని జ్ఞాపకాలను
చెట్ల పిట్టల గీతాలను
ఆకాశమంత ఊహల సీతాకోకలను
అనంతమైన కౌటుంబిక ప్రేమను
మడతపెట్టి గుండె గదిలో
బంధించి
నిద్ర తాళం వేస్తాడు
..
..
ఏదో ఒక రోజు
మెలకువ తాళంచెవిని
అనంత సృష్టి లో
ఎక్కడో పారేసుకుంటాడు.
బ
హు
శా
ఇంకెప్పటికీ
దానిని
పొం
ద
లే
డే
మో

మీ - గరికపాటి మణీందర్



## ప్రైవేటు బడి

ఆడ గొప్ప సదువంటివి
సొంతూరి బడిగాదని పక్కూరి బడికిబోతివి
ఎగిరెగిరి ప్రైవేటు బడికెల్తివి
రాత్రనక పగలనక చదువంటివి
షోకైన బట్ట కట్టితివి
భేషైన చదువులంటివి
బండెడు పొత్తాలు పట్టుకెళ్ళితివి
ఆటా పాటా మరిచి మస్తు చదువంటివి
దోస్తులతో కూసేపు గడపకుంటివి
పరీక్షల్లో మార్కులు బాగొస్తయంటివి
సర్కారోడి కంటె గానము మెండంటివి
సగం మార్కులతో సరిపెట్టుకొంటివి
శ్రేష్ఠుడవైతవంటె శుంఠైతివా
నీకు చదువెవ్వరు నేర్పెరా గాడిదా
నీ జీవితమ్ము అయింది గదరా బూడిద

మీ - ఆకు(ఆదిత్య కుమార్)



## శిశిరంలో వసంతమై.......

శిశిరంలో వసంతమై చిరునవ్వుతో మెలగాలి
ప్రమాదంలో ప్రమోదమై జనంలో ఎదగాలి
విశ్వాసం వదులుకోకు విశ్వమే నీవవ్వాలి
విలువల్ని వదులుకోకు తారవోలె మెరవాలి

ఏ మదిలో ఏముందో ఎందుకు మనకు నేస్తం
మనమది మంచిదైతే హితాలన్ని మనసొంతం
గుడిలోని దేవుడిలా ప్రతి ఎదను తాకాలి
వలపు తలపు దాటి ఉన్నతంగా నిలవాలి

కాసే చెట్లకే కదా రాళ్ళు పడతాయి నేస్తం
విరగ కాసిన కొమ్మ కూడా విరుగులే నేస్తం
ధర్మాన్ని కాపాడు అది నిన్ను కాపాడు
పావన జగతికై నీవు అనునిత్యం పోరాడు

స్వచ్ఛమైన మనసుతో కదిలి స్వార్థాన్ని వదులు
గుండె గూటిలో ప్రేమను నింప మాటలే చాలు
ఆరడుగుల జాగకూడ ఆ ఒక్కరోజే మన స్వంతం
ఆణిముత్యంమై ఎదుగు చిరంజీవివే నేస్తం

మీ - కొత్త శంకర్ రెడ్డి



## బడి

బడి అంటే జైలు కాదు
బడి అంటే గుడి
బడిలో ఉండేది రాక్షసులు కాదు
బడిలో ఉండేది దేవుళ్ళు
ఆ దేవుళ్లను అమర్యాదగా
చూడకు
దేవుళ్లను గౌరవించు
బడిలో దేవుళ్ళ మాటలు విని
ఉన్నతంగా ఎదుగు

మీ వి.నవ్య, 9వ తరగతి



## అమ్మ

కనులు తెరవగానే మనకు కనపడేది అమ్మ
ఆత్మ శరీరం ఇచ్చే ఇచ్చి మనకు జన్మనిచ్చింది అమ్మ
తన రక్తాన్ని పాలుగా మార్చి మనకు ప్రాణం పోసింది అమ్మ
మనకి ఏ ప్రమాదం జరిగినా విలవిలలాడేది అమ్మ
మన ప్రతి సమస్యను అర్థం చేసుకునేది అమ్మ
మన ప్రాణాలకి తన ప్రాణాలను అడ్డు వేసి కాపాడేది అమ్మ
తన సంతోషాన్ని త్యాగం చేసి మన ఎదుగుదల కోరేది అమ్మ
మన సంతోషాన్ని చూసి తన సంతోషంగా భావించేది అమ్మ
తన చివరి క్షణం వరకు మనకోసం అనుక్షణం బ్రతికేది అమ్మ
ప్రేమ అనే పదానికి అర్థం అమ్మ
జన్మజన్మల రుణం తీర్చలేనిది అమ్మ

మీ - బి.నవ్య, 9వ తరగతి



# పదాలు పలుకుదాం ఇలా...





**K.SHANKAR REDDY**, SA
ZPSS RAJESWARAPURAM


హాయ్ ఫ్రెండ్స్ ,

ఇంగ్లీష్ చదవడం వచ్చిన పిల్లలు వాటిని పలకడంలో తప్పులు చేస్తుంటారు. దానికి కారణం వాటిని పలకడం లో మెళుకువ తెలియక పోవడమే. ఈ శీర్షికలో మనం వాటి గురించి ప్రతి నెలా కొంత నేర్చుకుందాం........

ముఖ్యంగా ఇంగ్లీష్ పలికే ధ్వనులకు సంబంధించి PHONEME మరియు GRAPHEME అని రెండు పదాలుంటాయి. PHONEME అంటే SPEECH SOUND మరియు GRAPHEME అనగా WRITTEN REPRESENTATION OF SOUND. సాధారణంగా ఇంగ్లీష్ లో పలకడానికి మొత్తం దాదాపు 44 శబ్దాలున్నాయి. తిరిగి వాటిని రెండు రకాలుగా విభజించవచ్చు. హల్లుల శబ్దం, అచ్చుల శబ్దం. గత నెలలో మనం హల్లులకి సంబంధించిన సౌండ్స్ కొన్ని చూశాం ........ మీరు వీటి ప్రకారం ప్రాక్టీస్ చేసి ఉంటారు. ఈ నెలలో అచ్చులకు సంబంధించినవి కొన్ని ....

Short vowels

| Sound | Common spelling | | Spelling alternatives | | | | |
|---|---|---|---|---|---|---|---|
| /a/ | a<br>cat |  | ai<br>plaid | | | | |
| /e/ | e<br>egg |  | ea<br>bread | u<br>bury | ie<br>friend | ai<br>said | a<br>many |
| | | | eo<br>leopard | ei<br>heifer | ae<br>aesthetic | ay<br>say | |
| /i/ | i<br>igloo |  | e<br>england | o<br>women | u<br>busy | ui<br>build | y<br>hymn |
| | | | ie<br>sieve | | | | |
| /o/ | o<br>orange |  | a<br>swan | ho<br>honest | | | |
| /u/ | u<br>mug |  | o<br>monkey | oo<br>flood | ou<br>trouble | | |
| /oo/ | oo<br>book |  | u<br>bush | ou<br>could | o<br>wolf | | |

Long vowels

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| /ā/ | ai<br>snail |  | a<br>baby | eigh<br>weigh | aigh<br>straight | ay<br>hay | et<br>croquet |
| | | | ei<br>vein | au<br>gauge | a-e<br>cake | ea<br>break | ey<br>they |
| /ē/ | ee<br>bee |  | e<br>me | ea<br>seat | y<br>lady | ey<br>key | oe<br>phoenix |
| | | | ie<br>brief | i<br>ski | ei<br>receive | eo<br>people | ay<br>quay |
| /ī/ | i<br>spider |  | y<br>fly | igh<br>night | ie<br>pie | uy<br>buy | ye<br>rye |
| | | | ai<br>aisle | is<br>island | eigh<br>height | i-e<br>kite | |
| /ō/ | oa<br>boat |  | o-e<br>bone | o<br>open | oe<br>toe | ow<br>low | ough<br>though |
| | | | eau<br>beau | oo<br>brooch | ew<br>sew | | |
| /ü/ | oo<br>moon |  | ew<br>screw | ue<br>blue | u-e<br>flute | oe<br>shoe | ough<br>through |
| | | | ui<br>fruit | o<br>who | oeu<br>manoeuvre | ou<br>croup | |
| /y//ü/<br>(2 sounds) | u<br>uniform |  | you<br>you | ew<br>few | iew<br>view | yu<br>yule | eue<br>queue |
| | | | eau<br>beauty | ieu<br>adieu | eu<br>feud | | |

మీ - శంకర్ రెడ్డి



# కథ చెప్పుతా..ఊ కొడతావా.....



మిత్రులారా! ఈ రోజుల్లో కథలు చెప్పేవారూ, వినేవారూ చాలా చాలా తక్కువైనారు. ముఖ్యంగా పిల్లలలో పఠనాశక్తి పెంచేందుకు కథలు ఎంతగానో ఉపయోగపడతాయని మా అభిప్రాయం. అందుకే ఈ శీర్షికలో పిల్లలు సొంతంగా రాసిన కథలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. తర్వాత సేకరించిన వాటికి ప్రాధాన్యం. ఐతే అవి సందేశాత్మకంగా గానీ, నీతి ప్రాధాన్యం కలవి గానీ అయి ఉండాలి.

**ఈ నెల కథ ......**



అనగనగా ఒక అడివిలో ఒక పెద్ద చెట్టు వుండేది. ఆ చెట్టుపై చాలా పిట్టలు, పక్షులు గూళ్ళు కట్టుకుని సంతోషంగా వుండేవి. చెట్టు వాటిని గాలి, చలి, ఎండల నుండి కాపాడేది.

ఒక రోజు ఆకాశమంతా మబ్బు కాసి హోరున వర్షం కురిసింది. అడివి అంతా తడిసిపోయింది. చెట్టు పక్కనే ఆడుకుంటున్న కొన్ని కోతులు వానలో తడిచి గడ గడ వణుకుతున్నాయి. వాటిని చూసి పక్షులు నవ్వుతూ వాటితో వెటకారంగా మాట్లాడాయి. మేము ఇంత చిన్నగా ఉన్నా మా ముక్కులతో గడ్డిపోచలు తెచ్చుకొని గూళ్ళు కట్టుకున్నాం, మీకు రెండు కాళ్ళు, చేతులున్నా మీరు ఇళ్ళు కట్టుకోలేదని ఎగతాళి చేసాయి.

మూర్ఖులైన కోతులకు చాలా కోపమొచ్చింది. అవి గబగబా చెట్టెక్కి ఆ పక్షుల గూళ్ళను ధ్వంసం చేసాయి. ఆకులను కొమ్మలను విరిచేసి చెల్లాచెదురు చేసాయి. గూళ్ళల్లోని గుడ్లు పగిలిపోయాయి. పక్షుల పిల్లలు భయంతో ఏడుపు లంకించుకున్నాయి. అంతా నాశనం చేసి కోతులు వెళ్ళిపోయాయి.

పూర్తిగా పాడైపోయిన గూళ్ళు, చెట్టు, పగిలిపోయిన వాటి గుడ్లను చూసి, అయ్యో అనుకున్నాయి పక్షులు.


**నీతి: అనవసరంగా మనకు సంబంధంలేని విషయంలో తలదూర్చకూడదు.**


**సేకరణ: త్రివేణి, 9వ తరగతి.**



**సూక్తి:** స్వేచ్ఛగా జీవించే వ్యక్తి తన చుట్టూ గొప్ప వ్యక్తులను సృష్టించుకుంటాడు

- సెనేకా, రోమన్ తత్వవేత్త.






## మెదడుకు మేత



ఇక్కడ ఇచ్చే వాటికి సమాధానాలను పిల్లలే రాసే విధంగా అందరు టీచర్లు ప్రోత్సహించాలని కోరుకుంటున్నాం.



# స్టూడెంట్ కార్నర్



హాలో ఫ్రెండ్స్,

పిల్లలు తమ అభిప్రాయాలను నేరుగా చెప్పలేకపోవచ్చు. అలాగే  కొందరు వారి అభిప్రాయాలకు ఇతరుల స్పందన ఎలా ఉంటుందో  అని ఆలోచించే వారు ఉంటారు. ఈ శీర్షిక ద్వారా పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలుపగలరని మా నమ్మకం. అంతేకాక  వారిలో తప్పులులేకుండా రాయాలనే జ్ఞానం పెరుగుతుంది.



హాయ్ ఫ్రెండ్స్,

"మాబడి" పత్రిక నాకు చాలా బాగా నచ్చింది. అందులో ఎన్నో తెలియని విషయాలు ఉంటున్నాయి. పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్నా. అన్ని సబ్జెక్టుల విషయాలున్నాయి. మా అభిప్రాయాలు చెప్పడం బాగా నచ్చింది. నేను ఈ సారి తప్పకుండా కథ సేకరిస్తాను. అమ్మ గురించి చాలా మంది రాస్తున్నారు. అమ్మ గురించి ఎంత రాసినా తక్కువే. మా సార్లందరికీ నా కృతజ్ఞతలు.

- **పల్లవి, 8వ తరగతి.**



ఫ్రెండ్స్,

'మాబడి' పత్రికలో నేను చెప్పింది వచ్చేసరికి, మా అమ్మ ఏంతో సంతోషించింది. పత్రిక నాకు బాగా నచ్చింది. పజిల్ నాకు అంతగా అర్థం కాలేదు. ఎందుకంటే అందులో కొన్ని నాకు తెలియలేదు. పత్రికలో కథలు నచ్చాయి. హిందీలో జోకులు నాకు అర్థం కాలేదు.  ప్రతి నెలా బడిలో జరిగేవి ఫొటోలతో ఇస్తున్నారు. నాకు అది బాగా నచ్చింది. వచ్చే నెల పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తూ.......

- **హారిక, 8వ తరగతి.**



హాయ్ ఫ్రెండ్స్,

మాబడి పత్రిక నాకు బాగా నచ్చింది అందులో విద్యార్థులు వేసిన బొమ్మలు నచ్చాయి. నాకు కథలు, మూలకాల గురించి చెప్పడం బాగా నచ్చింది. పజిల్ లో అన్ని సబ్జెక్టుల విషయాలు ఉన్నాయి. అందువలన అది చేసిన వారికి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. అలాంటివి ఎక్కడ ఇచ్చినా మనం వాటిని ట్రై చేయాలి.

- **యమున. 10వ తరగతి.**



ఫ్రెండ్స్,

"మాబడి" పత్రికలోని పజిల్ ని నేను నింపితే, నావి అన్నీ కరెక్ట్ అయ్యాయి. నా పేరు కూడా పత్రికలో ఇచ్చారు. మా అమ్మ నాన్నలకు సంతోషంగా వుంది. ఈ పత్రిక ద్వారా ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి. ఇది అందరికీ ఏంటో ఉపయోగంగా వుంది. అందరూ దీనిని చదవాలని కోరుకుంటున్నాను.

- **సుజిత,10వ తరగతి**



డియర్ ఫ్రెండ్స్,

నాకు ఈ మాస పత్రిక చాలా బాగా నచ్చింది నా తోటి విద్యార్థులు కూడా ఇందులో కొన్ని విషయాలు రాశారు. బడిలో ఏ కార్యక్రమం జరిగినా ఈ పుస్తకంలో ఇస్తున్నారు. నాకు పజిల్ బాగా నచ్చింది. ఈ పత్రిక కోసం చాలా మంది కష్టపడుతున్నారు. వారందరికీ నా ధన్యవాదాలు.

- **జి.అంజలి, 8వ తరగతి.**



డియర్ ఫ్రెండ్స్,

'మాబడి' పత్రిక నాకు బాగా నచ్చింది. ఈ పత్రికకు కవితలు, కథలు రాయండని మా సార్లు మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు. నేనూ ఈ సారి కవిత ట్రై చేశా.  అన్ని సబ్జెక్టుల విషయాలు ఒకే దగ్గర వుండటం నాకు బాగా నచ్చింది. మీరూ చదవండి.

- **వి.నవ్య, 9వ తరగతి.**

ఈ నెలలో ఈ పుస్తకం పై అభిప్రాయాలు చెప్పారు. ఇపుడిపుడే వారు వారి అభిప్రాయాలు చెప్పడానికి అలవాటు పడుతున్నారు. దయచేసి అందరూ సహృదయంతో గమనించగలరు.

**శుభవార్త:** త్వరలో 'గెస్ట్ కాలం' పేరుతో శీర్షిక ప్రారంభం. అందులో మీ రచనలే వుంటాయి.

త్వరపడండి. టీచర్లు, విద్యార్థులూ రచనలు పంపవచ్చు.

ప్రతి నెలా ఒకటి టీచర్ ది, మరొకటి విద్యార్థిది తప్పక వుంటుంది.